## అచ్చంపేట ఎస్‌బిఐలో భారీ అవినీతి

అచ్చంపేట, నాగర్ కర్నూల్ జిల్లాలో ఎస్బీఐ బ్యాంకు మేనేజర్ చేతివాటం వెలుగుచూసింది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం కేంద్రంలోని ఎస్ బిఐ ఉద్యోగి బాగోతం వెలుగులోకి వచ్చింది. 45 మంది రైతుల ఖాతాల నుంచి కోటిన్నర రూపాయలను బ్యాంకు ఉద్యోగి కిరణ్ తన ఖాతాకు మళ్లించాడు. దీంతో రైతులు తమ ఖాతాల నుంచి డబ్బులు మాయం కావడంతో బ్యాంకు మేనేజర్ కు సమాచారం ఇవ్వడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బ్యాంకు ఉన్నతాధికారుల కిరణ్‌ను సస్పెండ్ చేశారు. రైతుల నిలదీతతో డబ్బులు తిరిగి జమ చేస్తామని బ్యాంకు మేనేజర్ హామీ ఇచ్చాడు. చేతివాటం ప్రదర్శించి కోట్లు కొల్లగొట్టిన ఎస్బీఐ బ్యాంకు ఉద్యోగి కిరణ్, బ్యాంకు ఖాతాదారులైన 45 మంది రైతుల సొమ్ము కోటిన్నర తన ఖాతాలోకి మళ్లించుకున్నాడు. తమ ఖాతాల్లోని డబ్బు మాయం అవడంపై రైతులు బ్యాంకు మేనేజర్ ను నిలదీశారు. ఏవో కారణాలు చెప్తూ.. నేడు, రేపు అంటూ తప్పును కప్పిపుచ్చేందుకు బ్యాంకు మేనేజర్ ప్రయత్నం చేశాడు.


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :40 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 09-04-2025 | పేజీలు:4 వెల: 2.00


## మోదీ ప్రభుత్వంలో దేశ భద్రతకు అత్యంత ప్రాధాన్యం



హైదరాబాద్: దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పుపై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్పందించారు. దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. మారణహోమాన్ని సృష్టించిన ఉగ్రవాదులకు ఉరే సరైన శిక్ష అని తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం పేర్కొనడం ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదని మరోసారి స్పష్టమైందని చెప్పారు. 12 ఏళ్లుగా ఓ పీడకలలా వెంటాడుతున్న బాధితుల కుటుంబాలకు సరైన న్యాయం జరిగిందని భావిస్తున్నామని తెలిపారు. బాధిత కుటుంబాలకు తాము అండగా ఉంటామని కిషన్ రెడ్డి మాటిచ్చారు. ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను హైకోర్టు సమర్థించడం పట్ల బీజేపీ పార్టీ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నాని కిషన్ రెడ్డి అన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు జీరో టోలరెన్స్ విధానంతో మోదీ ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. గత 11 ఏళ్ల బీజేపీ పాలనలో ఇలాంటి ఘటనలకు తావు లేదని తేల్చిచెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చిందని గుర్తుచేశారు. ఉగ్రవాదాన్ని సంపూర్ణంగా నిర్మూలించే దిశగా మోదీ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని అన్నారు. ప్రజాస్వామ్యంలో బుజ్జగింపు రాజకీయాలు ఏ మాత్రం ప్రోత్సహించకూడదని.. ఈ విషయాన్ని అన్ని రాజకీయపార్టీలు గుర్తుంచుకోవాలని సూచించారు. జాతీయ దర్యాప్తు సంస్థ సమగ్ర విచారణ చేసి, నిందితులను శిక్షించడంలో కీలకపాత్ర వహించిందని చెప్పారు. ఈ పేలుళ్ల సంఘటన దర్యాప్తు చేసిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. దేశ భద్రత కోసం అత్యంత ప్రాధాన్యం ఇస్తూ మరింత కఠిన చర్యలు ప్రభుత్వాలు అవలంబించాలని కిషన్‌రెడ్డి కోరారు.

### ఆర్టీసీ బస్సు బోల్తా: ఐదుగురికి గాయాలు

హనుమకొండ,ఏప్రిల్9: హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం చింతగట్టు రింగురోడ్డు వద్ద ఓ ఆర్టీసీ బస్సు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడగా, మరో 15 మందికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. బస్సు ఒంగోలు నుంచి ఆదిలాబాద్ వెళ్తుండగా మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటలకు ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.

## దిల్‌సుఖ్ నగర్ బాంబ్ బ్లాస్ట్ కేసులో సంచలన తీర్పు

హైదరాబాద్,ఏప్రిల్9: దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దిల్‌సుఖ్‌నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ కేసులో నిందితులను దోషులుగా నిర్ధారించిన హైకోర్టు.. వారు వేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న ఐదుగురు దోషులకు ఉరిశిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన తీర్పును జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధతో కూడిన ధర్మాసనం ధర్మాసనం సమర్ధించింది. అలాగే ఉరిశిక్షను ఖరారు చేసింది. సుమారు 45 రోజుల పాటు హైకోర్టు సుదీర్ఘంగా విచారణను జరిపింది. 2016 డిసెంబర్ 13న ఐదుగురు నిందితులను దోషులుగా గుర్తించి ఉరిశిక్ష విధిస్తూ ఎన్ఐఏ కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో నిందితులు సవాల్ చేశారు. విచారణ జరిపిన ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మంగళవారం తీర్పును వెల్లడించింది. బాంబ్ బ్లాస్ట్‌లో వీరి కుట్రను గుర్తించి దోషులుగా తేల్చింది. ఈ ఐదుగురికి ఉరిశిక్ష ఖరారు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెల్లడించింది. పేలుళ్లకు పాల్పడ్డ ఐదుగురికి ఉరి శిక్ష సరైనదేనని సంచలన తీర్పునిచ్చింది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్‌లోని బస్టాపులో, మిర్చిపాయింట్



వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మృతి చెందగా, 131 మంది గాయపడ్డారు. ఉరిశిక్ష పడిన నిందితుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డి, జియా ఉర్ రహమాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహమ్మద్, మహ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోను, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, అజాజ్ షేక్ అలియాస్ సమర్ ఆర్మాన్ తుండె అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయ్యద్ షేక్ ఉన్నారు. అనంతరం ఉరిశిక్ష ధ్రువీకరణ నిమిత్తం ఎన్ఐఏ కోర్టు తీర్పును హైకోర్టుకు నివేదించింది. దీంతోపాటు ఐదుగురు నిందితులు కింది కోర్టు తీర్పును రద్దు చేయాలని కోరుతూ అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధలతో కూడిన ధర్మాసనం సుమారు 45 రోజులపాటు సుదీర్ఘ విచారణ జరిపి తీర్పు వాయిదా వేసింది. నేడు ఎన్ఐఏ కోర్టు తీర్పును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## బంగ్లాదేశ్ ఉగ్రవాద దేశంగా మారింది : షేక్ హసీనా

న్యూఢిల్లీ: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాప్రస్తుతం ఇండియాలో తలదాచుకున్న విషయం తెలిసిందే. అయితే సోషల్ మీడియాలో ఆమె తన పార్టీ నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె వారితో మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ ఉగ్రవాద దేశంగా మారినట్లు చెప్పారు. అల్లా ఓ కారణం కోసం తనను ప్రాణాలతో ఉంచారని, అవామీ లీగ్ సభ్యులను టార్గెట్ చేస్తున్న వారిని అంతం చేసే రోజు వస్తుందని ఆమె అన్నారు. ప్రస్తుతం ఆ దేశ చీఫ్‌గా ఉన్న మొహమ్మద్ యూనుస్ టార్గెట్ చేశారు హసీనా. దేశప్రజల్ని ఆయన ప్రేమించడం లేదని ఆమె అన్నారు. చిన్న అమౌంట్‌ను అతను ఎక్కువ వడ్డీ రేట్లకు ఇచ్చారని, ఆ డబ్బుతో అతను విదేశాల్లో విలాసవంతంగా జీవించాడని, అతను ఏం చేశాడో అర్థం చేసుకోవడానికి సమయం పట్టిందని, ఆ సమయంలో అతనికి హెల్ప్ చేశామని, కానీ ప్రజలు ఎవరూ లబ్ధి పొందలేదని, అతని కోసం అతను చేసుకున్నాడని, ఇక అధికారం కోసం కాంక్షను పెంచుకుని ఇప్పుడు బంగ్లాదేశ్‌ను నాశనం చేస్తున్నాడని హసీనా ఆరోపించారు. ఒకప్పుడు అభివృద్ధికి మోడల్ గా ఉన్న బంగ్లాదేశ్ ఇప్పుడు ఉగ్రవాద దేశంగా మారినట్లు ఆమె తెలిపారు. చెప్పలేనంత హేయమైన రీతిలో తమ పార్టీ నేతల్ని హతమారుస్తున్నారని, అవామీ



లీగ్ కార్యకర్తలు, పోలీసులు, లాయర్లు, జర్నలిస్టులు, ఆర్టిస్టులను టార్గెట్ చేస్తున్నట్లు ఆమె చెప్పారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం మీడియాపై ఆంక్షలు ఉన్నట్లు ఆమె ఆరపించారు. రేప్‌లు, మర్డర్లు, దొంగతనాలు ఎటువంటి నేరాలు రిపోర్టు కావడం లేదన్నారు. ఒకవేళ రిపోర్ట్ చేస్తే, అప్పుడు ఆ టీవీ ఛానళ్లు, న్యూస్ పేపర్లను టార్గెట్ చేస్తున్నట్లు హసీనా పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ తర్వాత అతిపెద్ద పార్టీ బీఆర్ఎస్..



హైదరాబాద్,బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల కోసం ఏర్పాట్లు శవేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక విషయాలు పంచుకున్నారు. కేటీఆర్ మాట్లాడుతూ.. 'వరంగల్ ఎల్కతుర్తిలో 1200 ఎకరాల్లో చాలా గ్రాండ్ గా సభ ఏర్పాటు చేస్తున్నాం.. తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ తర్వాత అతిపెద్ద పార్టీ బీఆర్ఎస్.. తెలుగు రాష్ట్రాల్లో 25 ఏళ్ళ ప్రస్థానం చేసుకుంది టీడీపీ, బీఆర్ఎస్ లే.. అనుమతి కోసం మార్చ్ 25 న పోలీసులకు రిక్వెస్ట్ చేశాము.. తొందరగా అనుమతి ఇవ్వండని నిన్న నేను డీజీపీ తో కూడా మాట్లాడాను.. 3000 బస్సుల కోసం సజ్జనార్ ను అడిగామని తెలిపారు. మా పార్టీ చరిత్రలో ఇది మరో పెద్ద మీటింగ్ అవుతుంది.. రాబోయే సంవత్సరం పాటు ప్రోగ్రాంలు చేస్తున్నాం.. కమిటీలు వేయడం, మెంబెర్ షిప్ లాంటివి వెంటనే మొదలు పెడతాం.. అధ్యక్ష ఎన్నిక పెండింగ్ లో ఉంది.. అందుకోసం గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర కమిటీలు వేస్తున్నాం.. జిల్లా పార్టీ కార్యాలయాల్లో 6 నెలల పాటు ప్రోగ్రాంలు చేస్తాం.. జూన్, జులై లో స్థానిక సంస్థల ఎన్నికలు పెడతారు అనుకుంటున్నాము.. మేము రెడీగా ఉన్నాం.. కేంద్రం పెట్రోలియం చార్జీలు పెంచిన దానిపై కొట్లాడతాం.. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నెగిటివ్ పాలసిలు, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల చాలా నష్టం జరుగుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కేసుల్లో ఇరికించడం గురించే రేవంత్ రెడ్డి ఆలోచిస్తున్నాడు.. లగచర్ల ఘటనలో కూడా రైతుల దగ్గర నుంచే నిరసన మొదలైంది.. %ఫ్రవఎబ% విషయంలో కూడా విద్యార్థులే ఉద్యమం చేశారు.. విద్యార్థులపై కేసులు ఎత్తివేస్తున్నామని బట్టి విక్రమార్క చెప్పారు.. అది మేము స్వాగతిస్తున్నాం.. HCU లో AI అంటున్నారు.. AI అంటే అనుముల ఇంటెలిజెన్స్ అన్నట్లేనా.. hcu లో జంతువుల మరణాలకు కారణం అయిన వాళ్లపై కేస్ లు పెట్టాల్సిందే.. 100 ఎకరాలు చదును చేయడం వల్ల.. అక్కడ దిక్కు లేక రోడ్ల మీదకు జంతువులు వస్తున్నాయని వెల్లడించారు. 16 నెలలుగా మేము ప్రధాన ప్రతిపక్షంగా మా పని మేము చేస్తున్నాం.. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీలోనే ఉంటుంది.. అందుకు ఉదాహరణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి రివ్యూలు చేయడం.. కాంగ్రెస్ కు రేవంత్ మీద నమ్మకం లేదు.. అందుకే మీనాక్షిని పంపించారేమో.. ఒక జాతీయ పార్టీకి చెందిన రాష్ట్ర నేత చెప్పులు మోస్తే ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీ నేత డబ్బులు సంచులు మోస్తున్నాడు" అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

## ఏపీలో బీహార్ తరహా పాలన ... రెడ్ బుక్ రాజ్యాంగం



శ్రీ సత్యసాయి :ఏప్రిల్ 08:రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విధానం బీహార్ తరహా పాలనను తలపిస్తోందని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. ముఖ్యంగా రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ వైసిపి నాయకులను, కార్యకర్త లను భయభ్రాంతులకు గురిచేస్తూ వ్యవహరించడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా తాను రెడ్ బుక్ ఓపెన్ చేస్తే ఎంతోమందికి ఉచ్చ పడుతుందని బెదిరించడం శోచనీయం అన్నారు. ఇటివల హత్యకు గురైన పాపిరెడ్డిపల్లి కి చెందిన లింగమయ్య కుటుంబ సభ్యులను నేడు జగన్ పరామర్శించారు.. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.. వారికి అన్ని విధాల అండగా ఉంట్మీమని భరోసా ఇచ్చారు జగన్‌ఈ సందర్భంగా పాపిరెడ్డిపల్లిలో జగన్ మీడియాతో మాట్లాడుతూ, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది ముఖ్య నాయకులను వివిధ కేసుల పేరుతో అరెస్టు చేసి, జైలుకు పంపడం జరిగిందన్నారు. కొంతమంది పైన వరుస కేసులు పడుతూ బెయిల్ కూడా రాకుండా చేయడం జరుగుతోందన్నారు. ఇదంతా కూడా బీహార్ తరహా పాలనను తలపించడం కాక మరొకటి కాదని జగన్మోహన్ రెడ్డి అన్నారు. కాగా ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ పదవులు, ఉప సర్పంచ్ పదవుల విషయంలో 57 పదవుల గాను ఏడు పదవులను ఎన్నికల నిర్వహించకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. 50 పదవులకు ఎన్నికలు జరగగా 39 స్థానాలలో వైకాపా అభ్యర్థులు విజయం సాధించడం జరిగిందన్నారు. దీన్ని బట్టి చూస్తే రాష్ట్ర ప్రజలు వైకాపాకు ఏ స్థాయిలో మద్దతు తెలుపుతున్నారు తెలుసుకోవచ్చన్నారు. ఇక రామగిరి మండల విషయానికి వస్తే పదిమంది ఎంపీటీసీ సభ్యులకు గాను 9 మంది వైకాపా సభ్యులు ఉండగా కేవలం ఒక సభ్యుడు మాత్రమే టిడిపికి ఉన్న విషయం తెలిసిందే. కానీ ఎన్నికలు నిర్వహించకుండా ఎంపీటీసీ సభ్యులను పోలీసులు తీసుకెళ్లి పెనుకొండ పోలీస్ స్టేషన్లో ఉంచి, ఎక్కడ ఎంఆర్ఓ కు బైండోవర్ చేయడం దేనికని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా ఎంపీటీసీ సభ్యులను బలవంతంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆమె తనయుడు పరిటాల శ్రీరామ్ లతో ఎస్ఐ సుధాకర్ యాదవ్ వాట్సాప్ కాల్ ద్వారా మాట్లాడించడం జరిగిందన్నారు. ఇదే సందర్భంలో ఎంపీటీసీ సభ్యుల కుటుంబ సభ్యులతో సైతం మాట్లాడించారు. కేవలం ఎంపీటీసీ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి టిడిపి వైపు తిప్పుకోవడానికి అలా చేశారని జగన్ ఆరోపించారు. అనంతరం పోలీసుల సమక్షంలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు కోర్టు,అధికారులు ఆదేశించినప్పటికీ అందుకు విరుద్ధంగా ఎన్నికకు ఆలస్యంగా తీసుకెళ్లి కోరం లేదని ఎన్నిక వాయిదా వేసిన విషయం తెలిసిందే అన్నారుఇదిలా ఉండగా ఉగాది పండుగ సందర్భంగా జరిగిన ఘర్షణ లో టిడిపికి చెందిన నాయకుల చేతిలో దాడికి గురై తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన లింగమయ్య అంత్యక్రియలకు కూడా కార్యకర్తలను ప్రజలను రానివ్వకుండా కేవలం పోలీసులు సమక్షంలోని అంత్యక్రియలు నిర్వహించారు. మృతి చెందిన లింగమయ్య కుటుంబ సభ్యుల తో అదే రోజు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోన్లో మాట్లాడుతూ ధైర్యం చెప్పారు . నేడు స్వయంగా ఆ గ్రామానికి వెళ్లి లింగమయ్య కుటుంబ సభ్యులను జగన్ స్వయంగా పరామర్శించారు.

### రామగిరిలో జగన్ కు ఘన స్వాగతం

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం ఉదయం సరిగ్గా 11 గంటలకు సికేపల్లి మండలం కుంటిమద్ది గ్రామ వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్ వద్దకు చేరుకున్నారు. తాడేపల్లి నుంచి ప్రత్యేక హెలికా ప్టర్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి రావడం జరిగింది. ఈ సందర్భంగా హెలిప్యా డ్ వద్ద వైకాపా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వైఎస్ జగన్మోహన్ రెడ్డికి స్వాగతం పలికారు. సీఎం జగన్%ౌ% సీఎం జగన్, జై జగన్ జై జగన్, వైయస్సార్ అమర్ రహే వైయస్సార్ అమరహే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సుమారు 15 నిమిషాలకు పైగా అక్కడే హెలిపాడ్ వద్ద ఉండిపోయారు. అనంతరం అక్కడినుంచి ప్రత్యేక వాహనంలో (ఏసి బస్సులో) పాపిరెడ్డి పల్లెకు బయలుదేరారు. వైయస్ జగన్ వెంట రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఉమ్మడి జిల్లాల వైకాపా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, కేవీ ఉషశ్రీ చరణ్, మాజీ ఎంపీలు మాజీ ఎమ్మెల్యేలు పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలు ఉన్నారు.

### కేతిరెడ్డి హల్చల్

మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి రామగిరి పర్యటన సందర్భంగా మంగళవారం ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హల్చల్ చేశారు. ఇటీవలనే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హైదరాబాదులో చార్టెడ్ ఫ్లైట్ నడిపి ఉమ్మడి రాష్ట్రంలోని తెలుగువారి అందరి దృష్టిని తన వైపు తిప్పుకున్న విషయం తెలిసిందే. తాజాగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి రామగిరి పర్యటన సందర్భంగా హెలిపాడు వద్ద వైసిపి కార్యకర్తలతో సెల్ఫీలు తీసుకుంటూ హల్చల్

## తమిళనాడు గవర్నర్‌కు సుప్రీం ధర్మాసనం చీవాట్లు

చెన్నై:తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్.రవికి సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 10కిపైగా బిల్లులను నిలిపివేయడంపై తీవ్రంగా తప్పుపట్టింది. ఈ చర్య చట్ట విరుద్ధం అంటూ సుప్రీం ధర్మాసనం చీవాట్లు పెట్టింది. బిల్లులు నిలిపివేసిన తేదీ దగ్గర నుంచి ఆమోదం పొందినట్లు పరిగణించబడుతుందని జస్టిస్ జెబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. దీంతో స్టాలిన్ ప్రభుత్వం ఘన విజయం సాధించింది. స్టాలిన్ ప్రభుత్వం పంపించిన 10 కీలక బిల్లులను ఆమోదించకుండా గవర్నర్ ఆర్ఎన్.రవి అడ్డుకున్నారు. ఈ చర్యను స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తాజాగా విచారించిన న్యాయస్థానం.. గవర్నర్ తీరును తీవ్రంగా తప్పుపట్టింది. గవర్నర్ చర్య చట్ట విరుద్ధం, ఏకపక్షం అంటూ ధర్మాసనం తీర్పు వెలువరించింది. గవర్నర్ చర్యలు పక్కన పెడుతున్నట్లు కోర్టు పేర్కొంది. 10 బిల్లులను రిజర్వ్ చేయాలని రాష్ట్రపతికి గవర్నర్ సూచించారు. కీలక బిల్లులు ఆమోదం పొందక పోవడంతో స్టాలిన్ ప్రభుత్వం ఇబ్బందులు పడుతోంది. ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానాన్ని ప్రభుత్వం ఆశ్రయించడంతో సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ చర్యను పక్కన పెడుతూ.. గవర్నర్ నిలిపివేసిన దగ్గర నుంచి ఆమోదం పొందినట్లుగా సుప్రీం ధర్మాసనం పేర్కొంది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన తర్వాత గవర్నర్ తిప్పి పంపిన బిల్లులను.. మళ్లీ రెండోసారి ప్రభుత్వం ఆమోదించి పంపితే గవర్నర్ ఆమోదించినట్లుగా పరిగణించాలని న్యాయస్థానం తెలిపింది. అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను శాశ్వతంగా గవర్నర్లు తమ దగ్గర ఉంచుకోలేరని తేల్చి చెప్పింది. అయినా బిల్లులను ఆమోదించకుండా.. రాష్ట్రపతికి పంపించడం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించినట్లుగా కనిపిస్తుందని వ్యాఖ్యానించింది. 2020, జనవరి నుంచి 12 బిల్లులను ఆమోదించకుండా రాష్ట్రపతికి సిఫార్సు చేయడం ఇది కచ్చితంగా చట్ట విరుద్ధమని సుప్రీం ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.

### సుప్రీం కోర్టు తీర్పు అన్ని రాష్ట్రాలకు పెద్ద విజయం

తమిళనాడు గవర్నర్ రవి తీరును తప్పు పడుతూ.. 10కిపైగా బిల్లులను ఆమోదిస్తున్నట్లు మంగళవారం దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. సుప్రీంకోర్టు తీర్పుపై ఎంకే.స్టాలిన్ స్పందించారు. ఇది చారిత్రాత్మక తీర్పుగా అభివర్ణించారు. ఈ తీర్పు దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకు



పెద్ద విజయం అని చెప్పారు. కేవలం ఈ తీర్పు తమిళనాడుకి మాత్రమే పరిమితం కాదన్నారు. అన్ని రాష్ట్రాలకు సంబంధించింది అన్నారు. రాష్ట్ర స్వయంప్రతిపత్తి, సమాఖ్య రాజకీయాల కోసం డీఎంకే పోరాడుతూనే ఉంటుందని స్టాలిన్ వెల్లడించారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్.రవికి సుప్రీంకోర్టులో మంగళవారం గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 10కిపైగా బిల్లులను నిలిపివేయడంపై తీవ్రంగా తప్పుపట్టింది. ఈ చర్య చట్ట విరుద్ధం అంటూ సుప్రీం ధర్మాసనం చీవాట్లు పెట్టింది. బిల్లులు నిలిపివేసిన తేదీ దగ్గర నుంచి ఆమోదం పొందినట్లు పరిగణించబడుతుందని జస్టిస్ జెబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. దీంతో స్టాలిన్ ప్రభుత్వం ఘన విజయం సాధించింది. స్టాలిన్ ప్రభుత్వం పంపించిన 10 కీలక బిల్లులను ఆమోదించకుండా గవర్నర్ ఆర్ఎన్.రవి అడ్డుకున్నారు. ఈ చర్యను స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. తాజాగా విచారించిన న్యాయస్థానం.. గవర్నర్ తీరును తీవ్రంగా తప్పుపట్టింది. గవర్నర్ చర్య చట్ట విరుద్ధం, ఏకపక్షం అంటూ ధర్మాసనం తీర్పు వెలువరించింది. గవర్నర్ చర్యలు పక్కన పెడుతున్నట్లు కోర్టు పేర్కొంది. 10 బిల్లులను రిజర్వ్ చేయాలని రాష్ట్రపతికి గవర్నర్ రవి సూచించారు. కీలక బిల్లులు ఆమోదం పొందక పోవడంతో స్టాలిన్ ప్రభుత్వం ఇబ్బందులు పడుతోంది. ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానాన్ని ప్రభుత్వం ఆశ్రయించడంతో సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ చర్యను పక్కన పెడుతూ.. గవర్నర్ నిలిపివేసిన దగ్గర నుంచి ఆమోదం పొందినట్లుగా సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

## సంపాదకీయం

బుధవారం 09-04-2025

# దిద్దుబాటా... ఇంకో పొరపాటా?

కేంద్ర ప్రభుత్వం ఆశించినట్టుగానే హెచ్‌సీయూ ప్రతిష్ఠాత్మక విద్యా కేంద్రంగానే వెలుగొందింది. వారసత్వంగా సంక్రమించిన భూమిని కేటాయించడం, గౌరవ హోదాను అనుభవించడం తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదు. ఖర్చంతా యూజీసీ పద్దులే భరించాయి. యూనివర్సిటీని స్థాపించిన యాభయ్యేళ్లకు దాని భూములపై ఇప్పుడు జాతీయస్థాయిలో వివాదం జరుగుతున్నది. నిజానికి పాతికేళ్ల కిందనే ఈ చర్చను లేవనెత్తి ఉండాలి. ఆనాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు అప్పటి మీడియా కరపత్రికల్లా వ్యవహరించడం వల్ల, కేంద్రంలో కూడా ఆయన మిత్రపక్షమే ఉన్నందువల్ల చర్చ జరగలేదు. యూనివర్సిటీకి కేటాయించిన 2300 ఎకరాల్లో 800 ఎకరాల సంతర్పణ వివిధ సంస్థల పేర్లతో ఇష్టారాజ్యంగా జరిగి పోయింది. ఉస్మానియా యూనివర్సిటీకి ఉద్యమాల పుట్టినిల్లుగా పేరుండేది. ఉద్యమాల పర్యవసానంగా పుట్టిన యూనివర్సిటీ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం. ఒక భావోద్వేగ పూరితమైన నేపథ్యం హెచ్‌సీయూ ఆవిర్భావానికి కారణమైంది. 1969, 1972 సంవత్సరాల్లో రెండు ఉధృతమైన ప్రత్యేక రాష్ట్ర ఉద్య మాలను తెలుగు నేల చూడవలసి వచ్చింది. ఆ ఉద్యమాలను చల్లార్చి ఉమ్మడి రాష్ట్రాన్ని కొనసాగించడం కోసం ఒక రాజీ ఫార్ములాగా ఆరు సూత్రాల పథకాన్ని కేంద్రం ముందుకు తెచ్చింది. అందులో ఒక అంశం హైదరాబాద్‌లో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు! విద్యారంగంలో వెనుకబాటుతనా నికి గురైన ప్రాంతంగా ఉన్న తెలంగాణలో ఒక ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ఏర్పాటు, రాష్ట్ర రాజధానిలో ఆంధ్ర ప్రాంత విద్యార్థులకు కూడా సమాన అవకాశాలు లభించే విధంగా దాన్ని కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం ఉభయతారకంగా ఉంటుందని భావించారు. ఇందుకోసం రాజ్యాంగ సవరణ అవసరమైంది. 32వ సవరణ ద్వారా 371వ అధికరణానికి 'ఈ' అనే సబ్‌క్లాజ్‌ను జోడించారు. పార్లమెంట్ ఒక చట్టం ద్వారా హైదరాబాద్‌లో ఒక 'సెంట్రల్' యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి ఈ క్లాజ్ అవకాశం కల్పించింది. ఆ మేరకు హైదరాబాద్ విశ్వవిద్యాలయ చట్టం 1974ను పార్లమెంట్ ఆమోదించింది. అదే సంవత్సరం సెప్టెంబర్‌లో గెజెట్‌లో ఈ చట్టాన్ని ప్రచురించారు. భారత రాజ్యాంగంలో 371వ అధికరణం కింద ప్రస్తావించిన ఏకైక విశ్వవిద్యాలయం హెచ్‌సీయూ మాత్రమే! అప్పటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ఆదేశాల మేరకు నాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుమారుగా 2,300 ఎకరాల భూమిని హైదరాబాద్ నగర కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న గచ్చిబౌలిప్రాంతంలో కేటాయించింది. ఈ భూమిని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడమో, లేక ప్రైవేట్ వ్యక్తుల నుంచి సేకరించడమో చేయలేదు. పూర్వపు హైదరాబాద్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల పరిధిలో వాటిని ఆనుకొని ఉన్న ఇతర జిల్లాల్లో ఉన్న భూములన్నీ నవాబ్ సొంత భూములుగా ('సర్ఫెఖాస్'గా) పరిగణించేవారు. పోలీస్ యాక్షన్ తర్వాత 'హైదరాబాద్ స్టేట్' ఇండియన్ యూనియ న్‌లో విలీనమైంది. నైజాం... భూములన్నీ హైదరాబాద్ స్టేట్‌కు వారసత్వంగా లభించాయి. ఇందుకోసం మీర్ ఉస్మాన్ అలీఖాన్ జీవించి ఉన్నంతకాలం పెద్దమొత్తంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా రాజభరణం చెల్లించింది. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు తర్వాత హైదరాబాద్ చుట్టూ ఉన్న వేలాది ఎకరాల భూములు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు అందుబాటులోకి వచ్చాయి. హైదరాబాద్ నగరంలో డజన్లకొద్దీ కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటుకు ఈ భూముల లభ్యతే కారణం. హెచ్‌సీయూను ఒక ప్రతిష్ఠాత్మక విద్యా కేంద్రంగా మల చాలని కేంద్రం భావించినందు వల్ల అప్పటికి ప్రపంచ స్థాయిలో పేరున్న యూనివర్సిటీలను దృష్టిలో పెట్టుకొని వాటి స్థాయి లోనే భూములను కేటాయించాలని భావించారు. ఈ భూము లను కేటాయిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక జీవోను కూడా విడుదల చేసింది. కాకపోతే భూముల రిజిస్ట్రేషన్ జరగలేదు. అటువంటిది అవసరమని కూడా నాటి యూని వర్సిటీ పాలకవర్గాలు భావించలేదు. హెచ్‌సీయూకు చీఫ్ రెక్టార్‌గా ఒక గౌరవ హోదా కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పార్లమెంట్ చట్టపరంగానే కట్టబెట్టింది. కంచే చేను మేస్తుందని ఎవరు భావిస్తారు! అందువల్ల టెక్నికల్‌గా ఆస్తుల బదలాయింపు జరగలేదు. కేంద్ర ప్రభుత్వం ఆశించినట్టుగానే హెచ్‌సీయూ ప్రతి ష్ఠాత్మక విద్యా కేంద్రంగానే వెలుగొందింది. వారసత్వంగా సంక్ర మించిన భూమిని కేటాయించడం, గౌరవ హోదాను అనుభవించడం తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసిందేమీ లేదు. ఖర్చంతా యూజీసీ పద్దులే భరించాయి. యూనివర్సిటీని స్థాపించిన యాభయ్యేళ్లకు దాని భూములపై ఇప్పుడు జాతీయస్థాయిలో వివాదం జరుగుతున్నది. నిజానికి పాతికేళ్ల కిందనే ఈ చర్చను లేవనెత్తి ఉండాలి. ఆనాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు అప్పటి మీడియా కరపత్రికల్లా వ్యవహరించడం వల్ల, కేంద్రంలో కూడా ఆయన మిత్రపక్షమే ఉన్నందువల్ల చర్చ జరగలేదు. యూనివర్సిటీకి కేటాయించిన 2300 ఎకరాల్లో 800 ఎకరాల సంతర్పణ వివిధ సంస్థల పేర్లతో ఇష్టారాజ్యంగా జరిగి పోయింది. మిగిలిన దాంట్లో 400 ఎకరాల భూమిని తాడూ బొంగరం లేని క్రీడా నిపుణుల పేరుతో బిల్లీరావు అనే వ్యక్తికి కారుచౌకగా చంద్రబాబు కట్టబెట్టారు. అదీ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో, కేబినెట్ అనుమతి కూడా లేకుండానే ఈ కేటా యింపులు జరిగాయి. ఈ నాలుగొందల ఎకరాలు చాలవని ఎయిర్‌పోర్టు సమీపంలో మరో నాలుగొందల యాభై ఎకరా లను కూడా కట్టబెట్టారు. ఆనాటికి దేశంలోని అతిపెద్ద స్కాముల్లో ఈ బిల్లీరావు భూబాగోతం కూడా ఒకటి. వెంటనే ఎన్నికలు రావడం, చంద్రబాబు ప్రభుత్వం ఓడిపోవడం, తదనంతరం అధికారంలోకి వచ్చిన వైఎస్ రాజశేఖరరెడ్డిప్రభుత్వం ఈ అక్రమ కేటాయింపును రద్దు చేయడం తెలిసిన విషయాలే! రద్దును సవాల్ చేస్తూ బిల్లీరావు కోర్టుల్ని ఆశ్రయించి ఇరవయ్యేళ్లపాటు వ్యాజ్యాన్ని నడిపాడు. రాష్ట్ర ప్రభుత్వాలు గట్టిగానే నిలవడంతో ఇరవయ్యేళ్ల తర్వాత గత సంవత్సరమే సుప్రీంకోర్టు తుది తీర్పునిస్తూ ఈ 400 ఎకరాలు ప్రభుత్వాని వేనని తేల్చేసింది. కేవలం టెక్నికల్‌గానే ప్రభుత్వ భూములు అనుకోవాలి. యూనివర్సిటీకి ఈ భూములను కేటాయించినట్టు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అప్పటి రాష్ట్ర ప్రభుత్వ కార్య దర్శి రామచంద్రారెడ్డి యూనివర్సిటీ అధికారులకు 1975లోనే ఫిబ్రవరి 21న డీఓ లెటర్ ద్వారా కమ్యూ నికేట్ చేశారు. 2,300 ఎకరాలు కేటాయించినట్టు అందులో స్పష్టంగా పేర్కొన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రేషన్ చేసుకోలేదు గానీ, ఆ రోజుల్లో రెండు కోట్లు ఖర్చుపెట్టి కాంపౌండ్‌వాల్ కట్టించింది. ఇక్కడ తలెత్తుతున్న కీలకమైన ప్రశ్న ఏమిటంటే, రెండు ప్రాంతాల్లో జరిగిన ఉద్యమాల నేపథ్యంలో ఆరు సూత్రాల పథకంలో భాగంగా ఏర్పడిన యూనివర్సిటీ ఇది. పార్లమెంట్‌లో ప్రత్యేకంగా చట్టాన్ని చేసి ఏర్పాటుచేశారు. రాజ్యాంగంలో పొందుపరిచారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా భూముల్ని కేటాయించింది. ఈ భూముల్ని అకడమిక్ అవసరాలకు మాత్రమే వినియోగించాలని సాక్షాత్తూ రాష్ట్ర ప్రభుత్వమే షరతు కూడా విధించింది. ఆ షరతును ఉల్లంఘించడానికి రాష్ట్ర ప్రభు త్వమే సిద్ధపడటం, అమ్ముకోవడానికి కూడా తెగించడం చెల్లు బాటయ్యే విషయాలేనా? నైతికంగానే కాదు, న్యాయపరంగా కూడా! విశ్వవిద్యాలయ వ్యవహారాల్లో రాష్ట్ర ప్రభుత్వం తప్ప స్టేక్ హోల్డర్లు ఇంకెవరూ లేరా? కోర్టు తీర్పు వెలువడిన వెంటనే

# రాజ్యాంగ పరిధిలో వక్ఫ్ చట్టం !

న్యూఢిల్లీ,రాజ్యాంగ ప్రతిని చేతబట్టి..ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్నప్రతిచోటా.. రాజ్యాంగానికి బిజెపి తూట్లు పొడుస్తోందంటూ వ్యాఖ్యానించిన కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ....వక్ఫ్ చట్టంలో రాజ్యాంగ ఉల్లంఘనలపై మాత్రం ఎక్కడా మాట్లాడలేదు. సరికాదా ఇది రాజ్యాంగ వ్యతిరేక చర్య అంటూ వక్ఫ్ బిల్లుపై సోనియా పరివారం మాట్లారు. నిజంగా పాత వక్ఫ్ చట్టం ప్రకారం రాజ్యాంగ చర్యలు లేవు. వారు తీసుకున్న నిర్ణయా లను ప్రశ్నించలేం. అందుకే ఇంతకాలం ఇష్టారాజ్యంగా వక్ఫ్ రాజ్యాంగం నడిచింది. ముస్లింల అభివృద్ధిని విస్మరించారు. అందుకే దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వక్ఫ్ చట్టానికి అనుకూలంగా ముస్లింలే ప్రదర్శనలు నిర్వహించారు. మోడీ చర్యలను సమర్థించారు. పార్లమెంటులో సైతం ఓవైసీ తప్ప పలువురు ముస్లిం ప్రజాప్రతినిధులు బిల్లును సమర్థించారు. ఈ క్రమంలో వివిధ దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలించి, వక్ఫ్ చట్టంలో మార్పులను, అదికూడా రాజ్యాంగానికి లోబడి తీసుకుని రావడం ఆహ్వానించదగ్గ విషయం. దీనిని దేశం యావత్తూ ఆమోదించినా, ముస్లిం పెద్దలు అంగీకరించినా,ఓటు బ్యాంక్ రాజకీయాలకు అలవాటు పడిన కాంగ్రెస్ స్కంధావారం మాత్రం తప్పుడపుతూనే ఉంది. చట్టసభలు చట్టాలను చేయవచ్చు, చేయక పోవచ్చు.. కాలానుగుణంగా అవసరాల బట్టి చట్టాలను సవరించవచ్చు. అయితే ఆ పని చేసేటప్పుడు చట్టసభ సభ్యులు అవసరాలు గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఇలా రాజ్యాంగాన్ని మనం పలుమార్లు సవరించుకున్నాం. విభజన ఎజెండా అంటూ కాంగ్రెస్, ఓవైసీ తదితరులు చేస్తున్న వాదనలో పసలేదు. ఇందులో ఎదురయ్యే అభ్యంతరాలను భవిష్య దృక్పథంతో పరిష్కరించే సూత్రం అవలంబించడం ద్వారా మోడీ ప్రభుత్వం దార్శనికతను ప్రదర్శించింది. ఇంకా కఠిన నిర్ణయాలు ఉండాలని మహారాష్ట్రకు చెందిన ఓ హిళా ఎంపి డిమాండ్ చేయడం గమనించాలి. అనేక వైవిధ్యాలు కలిగిన భారత్ వంటి దేశంలో సమాజానికి మేలు చేసే విధానాలు అవలంబించడం మంచిది. అయితే దురదృష్టవశాత్తు ఇంతకాలం ఇలాంటి విపరీత పరిణామాలను కాంగ్రెస్ అవలంబించింది. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం చట్టాలను కూడా తమకు అనుకూలంగా మార్చుకున్న తీరును ఎండగట్టాల్సిందే. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతోపాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలకు దారితీసిన వక్ఫ్ సవరణ బిల్లు 2025 ఎట్టకేలకు పార్లమెంట్ ఆమోదం పొందిన తీరు దార్శనికతను చూపింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ అనగా, ఇస్లాం మతం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ కార్యాల కోసం శాశ్వతంగా అంకితమిచ్చిన ఆస్తుల నిర్వహణ, వాటిని దుర్వినియోగం కాకుండా పరిరక్షించడం, ఆయా ఆస్తులను మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాలకు వినియోగించడం తదితర అజమాయిషీకి సంబంధించిన చట్టం 1995లో తీసుకురావడమైంది. ఇది పూర్తిగా శాశ్వతంగా మతపరమైన ప్రయోజనాల కోసమే ఉద్దేశించబడిందని చెప్పినా తదనంతరం దాని ఫలితాలు పరిశీలిస్తే కొందరికి ఆస్తులు కూడబెట్టేదిగా మారింది. అయితే ఈ చట్టం ఇస్లాం మత విశ్వాసాలను మించిపోయి న్యాయరహిత వక్ఫ్‌బోర్డులుగా మార్చివేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ముస్లింలు మాత్రమే వక్ఫ్‌బోర్డు పాలక వర్గాల్లో సభ్యులుగా ఉంటారు. ఈ




చట్టంలోని సెక్షన్ 40 ప్రకారం ఎక్కడైనా ఏదైనా ఆస్తి వక్ఫ్ ఆస్తి అని నమ్మకం కలిగితే ఆ సమాచారాన్ని సేకరించే అధికారం వక్ఫ్‌బోర్డులకు ఉంటుంది. ఆపై నిర్ణయించే అధికారం కూడా ఉంటుంది. అంతేకాదు ఈ నిర్ణయాలను అమలు చేయాలని సంబంధిత జిల్లా మెజిస్ట్రేట్‌లను ఆదేశించే అధికారం కూడా ఈ బోర్డులకు ఉంటుంది. ఈ అధికారాలు బోర్డులు ఫిర్యాదు దారులుగా, దర్యాప్తు సంస్థలుగా, న్యాయ వ్యవస్థలుగా తయారు చేసింది. ఇది భారతీయ న్యాయ వ్యవస్థ నిబంధనలకు, ఆచరణలకు విరుద్ధంగా ఉంంది. ఈ ప్రత్యేక అపరిమిత అధికారాలు దేశంలో అధిక శాతం మంది ప్రజలకు,ముస్లింలకు, ముస్లిమేతరులకు కూడా ఆందోళన కలిగించేదిగా తయారయ్యింది. తప్పనిసరి గా దీన్ని మార్చవలసిన అవసరం ఉందని గ్రహించిన ప్రభుత్వం కొత్త సవరణ బిల్లును తీసుకుని రావాల్సి వచ్చింది. ఇదేదోఆషామాషీగా చేయలేదు. జెపిసిని నియించారు. సవరనలను స్వాగతించారు. పార్లమెంటు లో సుదీర్ఘ చర్చ తరవాత చట్టంగా మార్చారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పాత చట్టంలోని సెక్షన్ 40ను పూర్తిగా రద్దు చేసింది. ఇప్పుడు కొత్ చట్టం ప్రకారం ఏదైనా ఆస్తి వక్ఫ్‌ఆస్తి అనుకుంటే ప్రభుత్వ ఉన్నతాధికారి ముందు నిరూపించవలసి వస్తుంది. ఇంతకాలం అనేక చోట్ల ఇది వక్ఫ్ ఆస్తి అని ఆస్తులను గుంజుకున్న ఉదాహరణలు కోకొల్లలు. తమిళనాడులో ఇప్పుడు ఓ కేసులో కొంత భూమికి వక్ఫ్ నుంచి విముక్తి కలిగింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డుల వ్యవస్థల విషయంలో అపరిష్కృత విధానాలు కొత్త బిల్లులో చోటుచేసుకున్నాయి. ఇదివరకు చట్టంలో ఈ బోర్డుల్లో ముస్లింలే సభ్యులుగా ఉండేవారు. ఇస్లామిక్ మత విశ్వాసం ప్రకారం అంకితమైన ఆస్తులను పర్యవేక్షించేవారు. ఇప్పుడు కొత్త బిల్లు ప్రకారం ఈ బోర్డుల్లో ముస్లిమేతరులకు కూడా సభ్యులుగా చోటు కల్పించే వీలుంది. దీనివల్ల బోర్డులు మరింత సమర్ధవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు. ముస్లిం ప్రార్థనా స్థలాలపై హిందువుల వివాదాలు ఇప్పటికే ముసురుకుంటున్నాయి. వీటిని పరిష్కరించాల్సి ఉంది. ముస్లిం పాలకుల దాడుల వల్ల అనేక హిందూదేవాలయాలు ధ్వంసం అయ్యాయి. ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయి. వాటికి పరిష్కారం దక్కే అవకాశం కూడా వచ్చింది. ప్రతిపాదిత చట్టం ముస్లింల పట్ల వివక్షతను చూపిస్తుందని వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ జావేద్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అయితే రాజ్యాంగ పరిధిలో చట్టం చేసినందున దీనిని వ్యతిరేకించే అవకాశం ఉండదు.

# కులాల లెక్కలు.. బిజెపికి చిక్కులు



న్యూఢిల్లీ,కులాల వారీగా జనాభా లెక్కలను సేకరించాలని కాంగ్రెస్, ఇతర విపక్షాలు ఎప్పటి నుంచో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా చెవిటివాని ముందు శంఖంలా ఉంటోంది. మంగళవారం (ఏప్రిల్ 1) కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్షనాయకుడు మల్లికార్జున ఖర్గే ఈ అంశంపై సవివరంగా ప్రస్తావించారు. కులాల వారీగా జనగణన ఆలస్యం కారణంగా పెద్ద సంఖ్యలో ప్రజలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. యుద్ధాలు, అత్యవసర పరిస్థితులు, ఇతర సంక్షోభాల సమయంలో కూడా జనాభా లెక్కల సేకరణ జరిగిందని, కానీ చరిత్రలో మొదటిసారిగా ప్రభుత్వం రికార్డు స్థాయిలో జనగణన నిర్వహించడంలో జాప్యం చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. దీన్ని నిర్వహించడానికి ప్రభుత్వం ఇష్టపడటం లేదని స్పష్టమవుతోందని విమర్శించారు. ఖర్గే చెప్పిన వివరాల ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి కులాల ప్రాతిపదికపై జనాభా గణనపై విముఖత ఉన్నట్టు తెలుస్తోంది. కులాల ప్రాతిపదికగా జనాభా లెక్కలను సేకరించడం సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో సుప్రీం కోర్టు ముందు చేతులెత్తేసింది. అప్పటినుంచి ఈ సమస్య కొన్నేళ్లపాటు వాయిదా పడుతోంది. 1881 నుంచి దేశంలో ప్రతి పది సంవత్సరాలకు ఓసారి జనాభా లెక్కలను సేకరించడం పరిపాటిగా వస్తోంది. 1931 జనాభా లెక్కలకు ముందు మహాత్మాగాంధీ జనాభా లెక్కలు దేశానికి ఎంత ముఖ్యమో ఆయన గుర్తు చేశారు. మన ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి మనకు కాలానుగుణంగా వైద్య పరీక్షలు ఎంత అవసరమో జనాభా లెక్కలు కూడా అంతే అవసరంగా గాంధీజీ ఉదహరించడం ఇక్కడ గమనించాలి. అయితే కులాల వారీ జనాభా లెక్కలు మాత్రం బ్రిటిష్ వారి పాలనలోనే దేశం లో 1933లో చివరిసారి జరిగింది. అప్పటి నుంచి ఆగిపోయిన ఈ ప్రక్రియను తిరిగి చేపట్టాలన్న డిమాండ్ చిరకాలంగా వెనుకబడిన తరగతుల నుంచి వస్తోంది. 1933 నాటి కులాల వారీ సేకరణ ఆధారంగానే ఒబిసిలు దేశ జనాభాలో 36 శాతం మాత్రమే ఉంటారని ఒక వర్గం, 60 నుంచి 70 శాతం వరకు ఉంటారని మరోవర్గం ఎవరికి తోచిన విధంగా వారు వాదన లేవదీయడమే తప్ప కచ్చితమైన వివరాలు ఎవరూ చెప్పలేకపోతున్నారు. అయితే దేశ జనాభాలో వెనుకబడిన తరగతులు అధిక సంఖ్యలోనే ఉంటారని ఎక్కువ శాతం మంది అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తమకు కేవలం 27 శాతం మాత్రమే రిజర్వేషన్ కల్పించడం న్యాయం కాదని వెనుకబడిన తరగతుల ఆవేదన అరణ్య రోదనగా ఉంటోంది. విపి సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు 1990లో ఒబిసిలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27% కోటా కల్పించారు. అప్పటినుంచి తమ జనసంఖ్య ఎంతో తేల్చి ఆ మేరకు రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్ ఆ వర్గాలనుంచి బయలుదేరింది. 2001లోను, 2011లోను జనాభా లెక్కలతోపాటు కులాల వారీ లెక్కలు సేకరించాలన్న ఆలోచన అప్పటి ప్రభుత్వాలు పట్టించుకోలేదు. అయితే యుపిఎ ప్రభుత్వం 2011 జనాభా లెక్కల సేకరణలో వేర్వేరుగా సామాజిక, ఆర్థిక కులగణన పేరుతో కొంత సమాచారాన్ని సేకరించింది. ఈ సమాచారం తమకు అందజేస్తే జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితుల చట్టం కింద ఒబిసిలకు 27% రిజర్వేషన్లు అమలు చేయడానికి వీలవుతుందని 2021లో మహారాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించింది. ఆ మేరకు సుప్రీం కోర్టులో కూడా వ్యాజ్యాన్ని దాఖలు చేసింది. అయినా కేంద్రం చలించలేదు. ఆ సమాచారం తప్పుల తడకగా ఉందని, దానివల్ల ఎలాంటి ప్రయోజనం కలగదని కేంద్రం సాకులు చెప్పి తప్పించుకుంది. 2021 జనాభా లెక్కల సేకరణలో భాగంగా కులాల వారీ లెక్కలు సేకరించడం సాధ్యం కాదని కేంద్రం సుప్రీం కోర్టుకు స్పష్టం చేసింది. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కూడా కుల ప్రాతిపదికన జనగణన చేపట్టాలని నాలుగేళ్ల క్రితం ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేసినా ఫలించలేదు. ప్రతి పదేళ్లకు ఓసారి చేపట్టే జనాభా లెక్కల సేకరణలో ఎస్‌సి, ఎస్‌టిల జనగణన సాధ్యమవుతున్నప్పుడు ఇతర వెనుకబడిన తరగతుల వివరాలు సేకరించడం ఎందుకు కష్టమవుతుందని కాంగ్రెస్‌తో సహా విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. మండల్ కమిషన్ నివేదిక ఆధారంగా గతంలో విపి సింగ్ ప్రభుత్వం ఒబిసిలకు రిజర్వేషన్ కల్పించినప్పుడు దానికి వ్యతిరేకంగా ఆర్‌ఎస్‌ఎస్ నేతృత్వంలోనే హింసాత్మక ఆందోళనలు చెలరేగడం మరిచిపోలేని వాస్తవం. కులాల గణన పేరు చెబితే కాషాయ నాథులకు కంపరం పుట్టుకొస్తోంది. దీనికి కారణం కులాల శాతాలు బయటపడితే అగ్రవర్ణాలకు దూరం కావలసి వస్తుందని వారి భయం. బిజెపి మొదటి నుంచి హిందుత్వ భావజాలంతో అగ్రవర్ణాలను అక్కునచేర్చుకుని వారిని ఓటు బ్యాంకుగా కొల్లగొడుతోంది. జనాభాలో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలు, మైనారిటీలు దాదాపు 80% వరకు ఉన్నారు. వీరంతా పేదరికంలోనే మగ్గుతున్నారు. మిగిలిన 20% అగ్రవర్ణాలు. అగ్రవర్ణాలదే అన్నిటిలో పైచేయిగా ఉంటోంది. దేశ సంపద అంతా అగ్రవర్ణాల అనుభవంలోనే ఉందన్న వాస్తవం గణాంకాలతో బయటపడితే తమ ఉనికికే ముప్పు తప్పదన్న పిరికితనం కమలనాథులను వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కులాల గణనకు ముందుకు రాకుండా ఏవో సాకులతో విపరీత కాలయాపన చేస్తోందన్న విమర్శలు కాంగ్రెస్ తదితర విపక్షాల నుంచి వస్తున్నాయి. అంతేకాదు ఈ సంవత్సరం బడ్జెట్‌లో జనాభా గణన కోసం రూ. 575 కోట్లు మాత్రమే కేటాయించడం బట్టి చూస్తే కేంద్ర ప్రభుత్వానికి కులాల వారీ జనాభా లెక్కల సేకరణ బొత్తిగా ఇష్టం లేదనిపిస్తోందని రాజ్యసభలో విపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యల్లో యదార్థం లేకపోలేదు.

## ఆర్టీసీ కలెక్టర్‌కు సీఎం బంపర్‌ఆఫర్

హైదరాబాద్, ఆరు అడుగుల బస్సులో ఏడు అడుగుల పొడవుతో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగి అమీన్ అహ్మద్ అన్సారీ గత వారం రోజులుగా నెట్టింట హల్‌చల్ చేస్తున్నాడు. బస్సు ఎత్తుకు మించి పొడవు ఉండటంతో విధులు నిర్వహించడం సవాల్‌గా మారిందని, తరచూ బస్సుల్లో రోజూ సగటున 5 ట్రిప్పుల్లో 10గంటల వరకు ప్రయాణించాల్సి వస్తోందని వాపోయాడు. 195 సెం.మీ. ఎత్తుండే బస్సు లోపల 214 సెం.మీ. పొడవున్న తాను గంటల తరబడి తల వంచి ప్రయాణిస్తుండటం వల్ల మెడ, వెన్నునొప్పి, నిద్రలేమితో హాస్పిటల్స్? చుట్టూ తిరగాల్సి వస్తోందని తన గోడు విన్నవించుకున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అతడికి ఆర్టీసీలోనే మరేదైనా ఉద్యోగం ఇచ్చేలా చూడాలని ప్రయాణికులు సైతం విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ క్రమంలో ఏడడుగుల కండక్టర్ సమస్యపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. అతడికి ఆర్టీసీలోనే వేరే ఉద్యోగం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ విషయాన్ని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కండక్టర్‌కు వేరే ఉద్యోగం ఇవ్వాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను మంత్రి పొన్నం ఆదేశించారు.

# యువతిపై అత్యాచారయత్నం

హైదరాబాద్,నగరంలో రోజురోజుకూ అమ్మాయిలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. బయటకు వెళ్లిన వారు జాగ్రత్తగా ఇంటికి ఇస్తారా అనే సందేహం తల్లిదండ్రుల్లో తీవ్ర భయాందోళలను కలిగిస్తోంది. ఈనేపథ్యంలోనే మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దుండగులు యువతిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డారు. కానీ యువతి మాత్రం భయపడిపోకుండా తనను తాను రక్షించుకునేందుకు కీచకులతో పోరాడింది. అయితే యువతి కూడా ఎక్కడా తగ్గకుండా వారితో ధైర్యంగా పోరాడింది. కామాంధుల నుంచి తనను తాను కాపాడుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. ఒక్కసారిగా దుండగులు మీదకు రావడంతో వారిని అడ్డుకునేందుకు అక్కడే ఉన్న రాళ్లతో దాడి చేసి తప్పించునేందుకు ప్రయత్నించింది. చివరకు ఆ దుండగుల భారి నుంచి ఎలాగోలా తప్పించుకుని వెంటనే మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మధ్య కాలంలో రైల్వేస్టేషన్ సమీప ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయంటూ పలు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి నేపథ్యంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో భద్రత పెంచాలంటూ పలు డిమాండ్‌లు వ్యక్తమవుతున్నాయి.

# హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్

హైదరాబాద్,తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్యాన పంటలను దృష్టిలో ఉంచుకుని, అలాగే భవిష్యత్తులో పండ్ల ఎగుమతి, దిగుమతులకు తగ్గట్లు.. అత్యాధునిక సౌకర్యాలతో, అంతర్జాతీయ స్థాయిలో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. హైదరాబాద్ శివార్లలోని కొహెడలో రూ. 1,901.17 కోట్లతో 199.12 ఎకరాల్లో అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ నిర్మించడానికి ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. మార్కెటింగ్‌శాఖ డీటేయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్)ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం అనంతరం పనులు మొదలుకానున్నాయి. 1986లో హైదరాబాద్‌లోని కొత్తపేటలో 22 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేశారు. రద్దీ సమస్య దృష్ట్యా దాన్ని 2021లో కొహెడకు తరలించారు. తాత్కాలిక షెడ్లను నిర్మించగా వర్షాలు, గాలికి కూలిపోయాయి. దీంతో మార్కెట్‌ను బాటసింగారం హెచ్‌ఎండీఏ లాజిస్టిక్ పార్కులోకి మార్చారు. ఇప్పుడు కొహెడలో ఏకంగా 199 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం నడుంబిగించింది. ప్రస్తుతం ఢిల్లీలో 100 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ ఉంది. కొహెడలో మార్కెట్ నిర్మాణం పూర్తి అయితే.. ఢిల్లీని మించి దేశంలోనే అతి పెద్ద ఫ్రూట్ మార్కెట్‌గా హైదరాబాద్ నిలుస్తుంది. 48.71 ఎకరాల్లో పండ్ల వ్యాపారానికి అవసరమైన మౌలిక వసతులను నిర్మిస్తారు. రోడ్ల కోసం 56.05 ఎకరాలు కేటాయించారు. టోల్‌గేట్, నాలా, గ్రామరోడ్డు వంటివాటికి 17.27 ఎకరాలు, పార్కింగ్ స్థలానికి 16.59 ఎకరాలు కేటాయిస్తారు. పూలు, డ్రైఫ్రూట్స్, పాడి, చేపలు, పౌల్ట్రీ, మాంసం, ఫ్రోజెన్, ప్యాక్డ్ బాటిల్ ఫుడ్స్ వంటి ఉత్పత్తులకు 10.98, కోల్డ్‌స్టోరేజీలకు 9.50 ఎకరాలు కేటాయించనున్నారు. వీటితో పాటు.. పండ్ల రిటైల్ జోన్, సామగ్రి నిల్వ, ప్రాథమిక శుద్ధి, వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, పరిపాలన భవనం, ప్రయోగశాలలు, విశ్రాంతిగృహాలు, అగ్నిమాపక, పోలీసుస్టేషన్, ఆరోగ్యకేంద్రం, దుకాణాల సముదాయం, ఘనవ్యర్థాల నిర్వహణ, విద్యుత్ సబ్‌స్టేషన్ వంటి నిర్మాణాలు చేపడతారు. వంద అడుగుల ఎత్తులో 19,375 చదరపు అడుగుల స్థలంలో నిర్మించే టవర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇందులో 4 అంతస్తులను వ్యాపార సంస్థలకు కేటాయిస్తారు. ఆరు హై-స్పీడ్ ప్యాసింజర్ లిఫ్ట్‌లు, హెలిప్యాడ్‌లు ఉంటాయి. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య, ఎగుమతి సంస్థలకు లీజుపై స్థలాలను కేటాయించనున్నారు. రూ. 350 కోట్లను భూసేకరణకు వెచ్చిస్తున్నారు. రూ. 1,694.74 కోట్లతో నిర్మాణ పనులు, ఐటీ సౌకర్యాలు కల్పిస్తారు.

# జక్కంపూడి ఫ్యామిలీ దూరం?

రాజమండ్రి :రాజమండ్రి వైసీపీలో మాజీ ఎంపీ మార్గాని భరత్, జక్కంపూడి గణేష్‌ల మధ్య ఆధిపత్యపోరు పోరు తార స్థాయికి చేరుకుంది. ఆ ఇద్దరి మధ్య జరుగుతున్న మాటల యుద్ధం ఆ పార్టీ పరువుతో పాటు నాయకుల ప్రతిష్ఠను కూడా బజారున పడేస్తున్నది . ఎవరినీ సముదాయించలేక జగన్ సైలెంట్ అవ్వడంతో జక్కంపూడి రామ్మోహనరావు వారసుడు జక్కంపూడి గణేష్ పార్టీని వీడటానికి డిసైడ్ అయ్యారంట. తూర్పుగోదావరి జిల్లా రాజకీయాలు వైసీపీ అధిష్టానానికి తలనొప్పిగా మారాయంట. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ తూర్పుగోదావరి జిల్లాలో ఆ నాయకుల మధ్య ఉన్న ఆధిపత్యపోరుకు మాత్రం తెర దించలేకపోయింది. భరత్, గణేష్‌ల టార్గెట్ ఒకటే. రాజమండ్రి వైసీపీలో తమ ఆధిపత్యం మాత్రమే ఉండాలని. ఈ ఆలోచనే రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్, జక్కంపూడి రామ్మోహన్‌రావు చిన్న కొడుకు జక్కంపూడి గణేష్ మధ్య రాజకీయ వైరానికి కారణమైంది. జక్కంపూడి ఫ్యామిలీకి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ కుటుంబానికి ఉన్న అనుబంధం గురించి తూర్పుగోదావరి జిల్లాలో తెలియని రాజకీయ నాయకుడు ఉండడు. వైఎస్ సన్నిహితుడుగా జక్కంపూడి రామ్మోహన్ రావు తూర్పుగోదావరి జిల్లా రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగారు. జక్కంపూడి రాజకీయ వారసులుగా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన జక్కంపూడి రాజా, ఆయన తమ్ముడు జక్కంపూడి గణేష్ లు వైఎస్, జక్కంపూడి రమ్మోహన్‌రావు మరణాల తర్వాత వైసీపీలో జగన్‌కు అత్యంత సన్నిహితులుగా కొనసాగుతున్నారు. మరోపక్క 2019 ఎన్నికలకు ముందు వైసీపీలో జాయిన్ అయి రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన మార్గాని భరత్ జగన్ అత్యంత సన్నిహితుడిగా మారిపోయారు. జగన్ ఆదేశిస్తే ఏం చేయడానికైనా రెడీ అన్నట్లు వ్యవహరిస్తుంటారు . జక్కంపూడి ఫ్యామిలీకి వైఎస్‌కు అనుబంధం ఉంటే, మార్గాని భరత్ కు వైసిపి అధినేత జగన్ కు ప్రత్యేక అనుబంధం కనిపిస్తుంది . ఒకరేమో తండ్రి వైపు నుంచి వచ్చిన వాళ్ళు ... మరొకరు తన ప్రమేయంతో వచ్చిన నేత కావడంతో ఎవరికి ప్రాధాన్యత ఇవ్వాలో అర్థం కాక జగన్ సైలెంట్ గా ఉండిపోతున్నారంట. వైసిపి అధిష్టానం సైలెంట్ గా ఉండడమే రాజమండ్రి రాజకీయాల్లో జక్కంపూడి, మార్గాని కుటుంబాల మధ్య రాజకీయ వైరానికి కారణం అవుతున్నదన్న విమర్శలు వినిపిస్తున్నాయి జక్కంపూడి రామ్మోహన్‌రావుకు ఆయన రాజకీయాలు మొదలుపెట్టినప్పటి నుంచి రాజమండ్రిపై పట్టుంది. జక్కంపూడి రామ్మోహన్‌రావు మరణం తర్వాత వైసీపీ నుండి బరిలోకి దిగి రాజానగరం ఎమ్మెల్యేగా గెలిచిన జక్కంపూడి తనయుడు రాజా పక్క నియోజకవర్గానికి వెళ్లినా ఆ ఫ్యామిలీ రాజమండ్రి పై ఫోకస్ మాత్రం తగ్గించ లేదు. జక్కంపూడి రాజా రాజానగరంపై దృష్టి పెడితే ఆయన తమ్ముడు, ప్రస్తుత ఉభయగోదావరి జిల్లాల యువజన విభాగం కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ మాత్రం పూర్తి ఫోకస్ రాజమండ్రి నగరం పైనే పెడుతూ వస్తున్నారు. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడం, రాజమండ్రి ఎంపీగా మార్గాని భరత్ రాజకీయాల్లోకి వచ్చిన వెంటనే గెలవడం, వైసీపీ నుండి పార్లమెంటరీ కమిటీలో మార్గాని భరత్ కు కీలకమైన

# మంగళగిరి ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటాం

అమరావతి,మంగళగిరి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని మంత్రి లోకేష్‌కుమార్ అన్నారు. నారా లోకేష్ సోమవారం మంగళగిరి నియోజకవర్గంలో మూడో రోజు 'మన ఇల్లు... మన లోకేష్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన కొలనుకొండ, ఉండవల్లి, ఇప్పటం గ్రామాలతో పాటు మంగళగిరి పద్మశాలి బజారుకు చెందిన మొత్తం 624 లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంత్రి నారా లోకేష్ అందజేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని చంద్రబాబుతో చేసిన ఛాలెంజ్ నిలబెట్టుకున్నానని అన్నారు. మంగళగిరి చేనేత సోదరులకు హ్యాండ్లూమ్ క్లస్టర్, స్వర్ణకారుల కోసం జెమ్స్ అండ్ జ్యువలరీ పార్క్ వస్తుందని, సులభంగా అయ్యే పట్టాలను ఈ ఏడాది ఇచ్చేస్తానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. పడుతుందని, అటవీ, ట్యాంక్ బండ్ ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం చాలా కష్ట సాధ్యమని, అయినా మూడు సంవత్సరాల్లోపు ఇస్తానని , మొత్తం 7వేల మంది దరఖాస్తు చేసుకుంటే.. అందులో 4,000 మంది ఒక మంగళగిరి నియోజకవర్గంలో ఉన్నారన్నారు. ఈ పట్టాన్ని రిజిస్టర్ చేసుకునే అవకాశం కూడా ఉందని రెండేళ్ల తర్వాత అమ్ముకునే హక్కు ఎన్డీయే ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధిలోకి తీసుకువెళతానని, ప్రజలు తనపై ఉంచిన బాధ్యతను కచ్చితంగా నెరవేరుస్తానన్నారు. స్వచ్ఛందంగా సేవ చేసేందుకు కుటుంబ ప్రభుత్వం మీ ముందుకు వచ్చిందని, వెయ్యి కోట్ల రూపాయల ఆస్తిని ఒక రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు ఇస్తున్నామని, మీకు ఏ సమస్య ఉన్నా తమ ఇంటి తలుపు తట్టండి .. 24 గంటలు అందుబాటులో ఉంటానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. కాగా బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.1,000 కోట్ల విలువైన ఆస్తులపై పేదలకు శాశ్వత హక్కును కల్పిస్తూ నివేశన పట్టాలను పంపిణీ చేస్తున్నామని మంత్రి లోకేష్ అన్నారు. 'మన ఇల్లు- మన లోకేష్' నినాదంతో పేదలకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని మంగళగిరి డాన్ బోస్కో ఉన్నత పాఠశాల వద్ద మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలిరోజు షెడ్యూల్‌లో భాగంగా మొత్తం 546 మందికి నివేశన పట్టాలను లోకేశ్ తన స్వహస్తాలతో పంపిణీ చేశారు. వారందరికీ నూతన వస్త్రాలను అందజేసి లబ్ధిదారుల కుటుంబాలతో కలసి ఫొటోలను దిగారు. ప్రారంభ సభలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో పోటీచేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం, తదనంతర పరిణామాలు, 2024లో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం వంటి విషయాలను భావోద్వేగంతో వివరించారు. మంగళగిరి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తానని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తొలి విడతగా 3,000 మందికిపైగా పట్టాలను పంపిణీ చేస్తున్నా. దేవదాయ శాఖ, రైల్వే భూముల విషయంలో కొంత సమయం పట్టే అవకాశం వుంది. వాగు భూములు, అటవీ భూముల్లో నివసిస్తున్న వారికి పట్టాలను ఇప్పించడం చాలా కష్టమైన పని. అయినా నేను చేసి తీరుతా. అందుకు మూడేళ్లు పట్టవచ్చు. మొదటి విడత ఇస్తున్న పట్టాల విలువను బహిరంగ మార్కెట్‌తో పోల్చి చూస్తే రూ.1,000 కోట్ల వరకు వుంటుందని లోకేశ్ చెప్పారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 13న శంకుస్థాపన చేస్తామన్నారు. భూగర్భ డ్రైనేజ్, గ్యాస్, పైప్ లైన్లు... చివరకు భూగర్భ విద్యుత్ లైన్ల పనులు కూడా మంగళగిరిలో వచ్చే రెండు నెలల్లో ప్రారంభిస్తామని లోకేష్ వివరించారు.

# ఉపాధ్యాయుడి ప్రాణాలు తీసిన ధూమపానం

కోదాడ, ధూమపానం ఓ ఉపాధ్యాయుడి ప్రాణాలు హరించింది. మద్యం మత్తులో సిగరెట్ వెలిగించిన ఓ ఉపాధ్యాయుడు దానిని ఆర్పివేయకుండా అలాగే నిద్రలోకి జారుకున్నాడు. దీంతో సిగరెట్ వల్ల మంటలు చెలరేగి ఆ ఉపాధ్యాయుడి సజీవ దహనమయ్యాడు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని మంగలి తండాకు చెందిన ధరావత్ బాలాజీ (52) నడిగూడెం మండలం చెన్నకేశవాపురం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆయన భార్య ఇద్దరు పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లారు. ఇంట్లో ఒక్కడే ఉండడంతో మద్యం సేవించారు. సిగరెట్ తాగుతూ మంచంపై ఆరుబయట మంచంపై పడుకున్నారు. మత్తులో నిద్రలోకి జారుకోవడంతో సిగరెట్ మంచం నవారుపై పడి మంటలు చెలరేగాయి. దానికి కూలర్ గాలి తోడవడంతో భారీగా ఎగసిపడ్డాయి. చుట్టుపక్కల ఎవరూ లేకపోవడం, బాలాజీ మద్యం మత్తులో ఉండటంతో అతనికి మంటలు అంటుకుని అక్కడికక్కడే మృతిచెందారు. బాలాజీ భార్య శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ ఎం.అనిల్‌రెడ్డి తెలిపారు.

# ఛాన్స్ ఉంటుందా?

అమరావతి,వైసీపీ అధినేత జగన్ కు పెద్ద సమస్య వచ్చిపడిందంటున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేసే అవకాశం ఉండకపోవచ్చని అంటున్నారు. ముఖ్యంగా న్యాయవాది, వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సన్నిహితుడిగా ముద్రపడిన ఉండవల్లి అరుణ్ కుమార్ ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎందుకంటే జగన్ పై ఉన్న కేసులు తుది దశకు చేరుకున్నాయి. వీటితో పాటు కొత్త కేసులు కూడా మెడకు చుట్టుకునే అవకాశముంది. 2014 కు ముందు నమోదయిన క్విడ్ ప్రోకో కేసుల్లో ఇంకా తీర్పు వెలువడలేదు. దీంతో పాటు తాజాగా మద్యం కేసు కూడా మెడకు చుట్టుకునే అవకాశముందని ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయంగా ఉంది. క్విడ్ ప్రోకో కేసులో జగన్ కు శిక్షపడితే ఇక 2029 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉండదని ఆయన చెబుతున్నారు.

కేసులతో ఉక్కిరిబిక్కిరి...

ప్రస్తుతం బీజేపీతో సయోధ్యగా కొనసాగుతున్నప్పటికీ టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ లు కూడా మోదీ సర్కార్ పై వత్తిడి తెచ్చే అవకాశముంది. ఎందుకంటే గత ఎన్నికలలోనే జగన్ కు నలభై శాతం ఓట్లు వచ్చాయి. ఇప్పటి వరకూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు పర్చకపోవడంతో కూటమి ప్రభుత్వంపై కొంత ప్రజల్లో అసహనం, అసంతృప్తి ఉంది. రానున్న నాలుగేళ్లలో సూపర్ సిక్స్ హామీలు చేసినా సహజంగా అధికారంలో ఉండే ప్రభుత్వ వ్యతిరేకత కొంత మూడు పార్టీలకు ఇబ్బందికరంగా మారుతుంది. జగన్ మాత్రం ప్రజల వచ్చే ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేస్తారు. ఎవరితోనూ పొత్తుకు వెళ్లరు. ఈ విషయంలో మరో అనుమానానికి తావులేదు.

ఏ మాత్రం తేడా కొడితే..?

ప్రస్తుతం కూటమిలో ఉన్న మూడు పార్టీలు కలసి పోటీ చేసినా ఏమాత్రం తేడా కొట్టినా ఓట్ల శాతం మారితే సీట్లు కూడా గల్లంతవుతాయి. అందుకే జగన్ పోటీ చేసే అవకాశం కోల్పోతే వైసీపీ నేతల మానసికంగా సగం ఎన్నికల పాలయినట్లేనని లెక్కలు వేసుకున్నారు. అదే సమయంలో ప్రజలు కూడా జగన్ కాకుంటే మరొకరు ఎవరైనా ఇంతటి హైప్ లభించే అవకాశం ఉండకపోవచ్చన్న

# బీజేపీలో కుమ్ములాటలు.. టేబుల్స్ తుడుచు.. సీటు పట్టు!

హైదరాబాద్,బీజేపీలో అగ్రనేతగా కొనసాగుతున్న మేకప్ మాన్ ఎవరు..? ఆ మేకప్ మాన్ ఆఫీస్‌లో టేబుల్స్ తుడిచే నేతలెవరూ..? టేబుల్స్ తుడిస్తే పదవులు, సీట్లు దక్కుతాయా.? గెలిచినా, ఓడినా ఎమ్మెల్యే, ఎంపీలకు టేబుల్స్ తూడిస్తేనే సీట్లు, అవకాశాలు దక్కుతున్నాయా..?అసలు బీజేపీలో వ్యక్తిగతంగా నేతలు టార్గెట్ ఎందుకు అవుతున్నారు..? బండి సంజయ్ వర్సెస్ గిరీష్ ధారామోని, కిషన్ రెడ్డి వర్సెస్ రాజాసింగ్ రచ్చ ఎప్పటికప్పుడు ఎందుకు హైలెట్ అవుతోంది?

బీజేపీలో సొంత అజెండాలకే ప్రాధాన్యత ఇస్తున్నారా?

బీజేపీలో ఏ నేతకు ఎవరి అండదండలున్నాయి..? సీనియర్ నేతలకు కేంద్ర మంత్రి పదవులొచ్చినా ఇంకా పదవుల దాహం తీరలేదా..? పార్టీ ఎజెండా పక్కన పడేసి, సొంత అజెండాలకే ప్రాధాన్యత ఇస్తున్నారా..?నేతలెందుకు క్యాడర్‌ను గందరగోళానికి గురి చేస్తున్నారు..? క్రమశిక్షణకు మారుపేరైన హిందుత్వ పార్టీలో వ్యక్తిగత స్వార్థాలు ఎందుకు రాజ్యమేలుతోన్నాయి..?

బీజేపీలో టేబుల్స్, కుర్చీలు తుడిస్తేనో పదవులు దక్కుతాయా?

అధికారం సాధిస్తామనే లక్ష్యమేమో కానీ అంతర్గత కుమ్ములాటలతో నేతలు వార్తల్లో కెక్కి పరువెందుకు తీసుకుంటున్నారు..? బీజేపీలో టేబుల్ తుడిస్తేనో, కుర్చీలు తుడేస్తేనో, ఇంకేదో చేస్తేనో పదవులు దక్కుతాయా..? ఇవే సందేహాలు పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్‌టాపిక్‌గా మారాయి. పార్టీ కోసం పని చేసి, నేతల గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలు, ఓట్లేసిన ప్రజలను పక్కనపెట్టి.. పార్టీలో పాత, కొత్త నేతలు, సంఘ్ నేతలు, ఇతరాత్రా నాయకుల మధ్య చోటు చేసుకుంటున్న రచ్చ మాత్రం.. మా తాతలు నేతులు తాగారు మా మూతులు వాసన చూడండి అన్నట్లు తయారవుతదోందంట. ఆ క్రమంలో నేతలు వ్యవహరిస్తున్న తీరు ఇప్పుడు లోటస్ పార్టీలో వేసవి సెగలను పుట్టిస్తోంది. ఆ సెగలతో డిల్లీ పెద్దలు కూడా ఇటు వైపు రావడానికి కూడా జంకుతున్నారనే టాక్ సైతం వినిపిస్తుంది.

పార్టీ ప్రతిష్టను నానాటికీ దిగజారుస్తున్న కొందరు నేతల తీరు

తెలంగాణలో అధికారంలోకి రావాలనే బీజేపీ ఆశ నిరాశగానే మిగిలిపోయేలా కనిపిస్తోంది. పొద్దు పొడిస్తే ప్రజాపాలనపై నోరు పారేసుకుంటున్న కమలం పరివారులు, తమ కింద గురివింద గింజ నలుపును గుర్తించ లేకపోతున్నారనే టాక్ సొంత పార్టీ నేతల్లోనే వినిపిస్తోంది. కొందరు నాయకుల తీరు కారణంగా కమలం పార్టీ పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోయే ప్రమాదంలో ఉందనే చర్చ కూడా జరుగుతోంది. నాడు క్రమశిక్షణకు, సిద్ధాంతాలకు కేరాఫ్ అడ్రెస్ గా నిలిచిన పరివార్ పార్టీలో కొంత మంది నేతలు వ్యవహరిస్తున్న తీరు పార్టీ ఇమేజ్‌ను డ్యామేజ్ చేస్తుందంటున్నారు.

బీజేపీలో పెరుగుతున్న అంతర్గత కుమ్ములాటలు

సొంత పార్టీలోనే ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శలు, దూషణలు, కుమ్ములాటలు, ఇళ్లపైకి వెళ్లి దాడులు చేసుకునే స్థాయికి వెళ్ళారంటే దాన్ని క్రమశిక్షణకు మారు పేరు అనాలా..? హిందుత్వ ఐక్యత అనాలా..? దిగజారుడు రాజకీయాలకు ప్రతిక అనాలా?. ఆ పార్టీ అగ్ర నేతలే సమాధానాలు చెప్పాలన్న వాదనలు పొలిటికల్ జంక్షన్ లో బలంగా వినిపిస్తున్నాయి. కాషాయ పరివార్ పార్టీ క్రమశిక్షణ బ్రాండ్ ను తొలగించుకొని, అంతర్గత కుమ్ములాటలకే ప్రాధాన్యమిస్తుండటం చర్చనీయాంశంగా మారింది ..

కిషన్‌రెడ్డిని టార్గెట్ చేస్తున్న రాజాసింగ్

ఇప్పటికే రాజాసింగ్ సొంత పార్టీ నేతలపైనే కాదు ఏకంగా కిషన్ రెడ్డిని టార్గెట్ చేస్తూ ఘాటుగా విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు.. నిరంతర వార్త శ్రవంతి.. నిత్యం చూస్తూనే ఉండండి అన్నట్టు బులిటెన్ బులిటెన్‌లుగా వరుస కౌంటర్లతో విరుచుకుపడుతున్నారు. పార్టీలో ఉన్న మేకప్ మెన్లు, పాత సామాన్ల లాంటి అగ్రనేతలు నియంత, నిరంకుశ ధోరణలు తగ్గాలని .. ఆ మేకప్ మెన్లు, పాత సామాన్లు పార్టీ నుంచి వైదొలిగితే తప్ప తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాదని రాజాసింగ్ ఉగాది పంచాంగం చెప్పినట్టు ఖరాఖండిగా బద్దలు కొట్టేస్తున్నారు.. కాషాయ వనంలో అలాంటి గంజాయి మొక్కలు ఎవరో అనేది రాజాసింగ్, గిరీష్ దారమోనిలతో పాటు ఆ పార్టీలోని ముఖ్యులకే తెలియాలి

నాంపల్లి క్రాస్ రోడ్డులో రచ్చకెక్కుతున్న కాషాయ నేతలు

ఏదో రకంగా రాష్ట్ర బీజేపీ నేతలు నేనంటే నేనంటూ వార్తల్లో కెక్కి, రోజుకో ఇష్యూతో నాంపల్లి క్రాస్ రోడ్డులో రచ్చకెక్కుతున్నారు. ఆయా కూడళ్లలో ప్రచార హోర్డింగ్ ఫ్లెక్సీలలో నేతల ఆనందాలు, ఐక్యత కనిపిస్తున్నాయి తప్ప ఆచరణలో మాత్రం ఆ సఖ్యత కనిపించడం లేదు. గతంలో బండి సంజయ్‌ను స్టేట్ ప్రెసిడెంట్‌గా ఉన్న ఫలంగా తొలగించడం వెనుక ఆ పార్టీ సీనియర్లే చక్రం తిప్పారంటారు. బండి తర్వాత కొత్తగా వచ్చిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి



ఆధ్వర్యంలో కూడా ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు అమ్ముకున్నారనే ప్రచారం జరిగింది. టికెట్ల వివాదంతో ఏకంగా స్టేట్ పార్టీ ఆఫీసు ముందు ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న వాళ్ళు ఉన్నారు.

బండి సంజయ్‌ని టార్గెట్ చేస్తున్న గిరీష్ దారమోని

ఈ మధ్య కాలంలో కిషన్ రెడ్డిని ఆ పార్టీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ టార్గెట్ చేస్తుంటే..? బండి సంజయ్‌ని ఆ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జిగా సుదీర్ఘ కాలం కొనసాగిన గిరీష్ దారమోనితో పాటు, ఆయన వర్గాలు టార్గెట్ చేస్తున్నాయి. అయితే బండిని టార్గెట్ చేసిన గిరీష్ దారమోనిపై దాడులు జరిగాయి. అవి చేయించింది బండి సంజయ్ వర్గమే అన్న టాక్ నడుస్తోంది. అదలా ఉంటే కిషన్‌రెడ్డి తో పాటు, రాష్ట్ర నాయకత్వాన్ని రాజసింగ్ టార్గెట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజాసింగ్‌కు కూడా గిరీష్ గతే పడుతుందని, కచ్చితంగా రాజాసింగ్‌కు వార్నింగ్‌లు, దాడులు తప్పవని సంకేతాలు వినపడుతున్నాయి. రాజాసింగ్ ఇష్టమొచ్చినట్టు నోటికొచ్చింది మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని, బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయని ఆ పార్టీ వర్గాల్లో, ఆయా నేతల వర్గాల్లో చర్చ జరుగుతోంది.

గ్రేటర్‌లో గెలిచిన ఏకైక బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్

ఇక కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా కొనసాగుతున్న బండి సంజయ్ తన కార్యాలయంపై దాడి చేశారని, ఇంటిపైకి వచ్చి విధ్వంసానికి పాల్పడ్డారని బీజేపీ బహిష్కృత నేత గిరీష్ విమర్శలు చేయడం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. ఇదే తంతు రేపు రాజాసింగ్ పై జరిగితే పరిస్థితులు ఎలా ఉంటాయోనన్న ఆందోళన కాషాయశ్రేణుల్లో వ్యక్తమవుతోంది. గ్రేటర్ హైదరాబాద్ లో బీజేపీ నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే రాజాసింగ్. కరుడు గట్టిన హిందుత్వ ముద్రతో పాటు మాస్ ఇమేజ్ పుష్కలంగా ఉన్న లీడర్ ఆయన. కొద్ది రోజుల నుంచి నిత్యం సొంత పార్టీ నాయకత్వాన్ని ఏకిపారేస్తున్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతమ్‌రావుపై రాజాసింగ్ విమర్శలు

తాజాగా హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిగా గౌతమ్ రావును ప్రకటించడంపైనా రాజాసింగ్ మరోసారి సంచలన కామెంట్స్ చేశారు. పార్టీలో అగ్రనేతగా ఓ మెకప్ మెన్ కొనసాగుతున్నారని. ఆ మెకప్ మెన్ ఆఫీసులో కుర్చీలు, టేబుల్స్ క్లీన్ చేసే వారికి ఎమ్మెల్సీ టికెట్ కేటాయిస్తున్నట్లు రాజాసింగ్ చేసిన కామెంట్లు ఆ పార్టీ నేతలు జీర్ణించుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు.

రాజాసింగ్ సొంత పార్టీ వారికే టార్గెట్ అవుతారా?

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని మేకప్ మెన్ అంటూ.. ఆయన టేబుల్ క్లీన్ చేసే వాళ్లకు పదవులు, టికెట్లు అంటూ రాజాసింగ్ చేసిన కామెంట్లతో రాష్ట్ర నాయకత్వం ఆయనపై తీవ్ర ఆగ్రహంతో ఉందంట. పార్టీ ఆఫీస్లో టేబుల్స్ తుడిచిన వాళ్లకే ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ టికెట్లు ఇస్తున్నారని రాజాసింగ్ అంటున్నారు. ప్రస్తుతం గెలిచిన వారంతా అలాంటి వారేనా? ఇంతకూ రాజాసింగ్ ఎలా గెలిచారు..? అనే క్వశ్చన్స్ కూడా ఉత్పన్నమవుతున్నాయి. మరి బండి సంజయ్ పై ఆరోపణలు చేశారని గిరీష్ పై బండి వర్గాలు దాడి చేశారని వార్తలు వస్తున్న తరుణంలో, రేపో మాపో రాజాసింగ్ పైన కూడా దాడులు ఉంటాయన్న ప్రచారంతో . బీజేపీలో నేతల మధ్య ఏం జరుగుతుందనేది ఇంట్రస్టింగా మారింది.

ఇతర పార్టీలను మించిపోతున్న బీజేపీ అంతర్గత విభేదాలు

మొత్తానికి కొత్త, పాత నేతల పంచాయితీలు, వ్యక్తిగత ఇజాలు, విమర్శలు, కుమ్ములాటలు, దూషణలు, దాడులు వంటివి ఇతర పార్టీల్లో ఎలా ఉన్నా%ా% బీజేపీకి మాత్రం డిసిప్లీన్ బ్రాండ్ ఉండేది. ఒకవేళ అంతర్గతంగా విభేదాలు ఉన్నా బయటకు రాకుండా ఎథిక్స్ పటించేది.కానీ పదవుల వ్యామోహమో, మారుతున్న కాలమో కానీ, కాషాయ పరివారులు సైతం ఈ అంశంలో ఇతర పార్టీలను మించిపోతూ.. తమ సిద్ధాంతాలను విస్మరిస్తున్నారు. మరి ఈ పరిస్థితిని అధిష్టానం పెద్దలు ఎలా చక్కదిద్దుతారో చూడాలి ఎలా చక్కదిద్దుతారో చూడాలి

# ఆక్వా రైతులు ఆందోళన చెందొద్దు



విజయవాడ,ఆక్వారంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ, సహకారం, మార్కెటింగ్, పశుసంరక్షణ, డెయిరీ డెవలప్‌మెంట్ మరియు ఫిషరీస్ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నా యుడు అన్నారు. ఆక్వారంగంలో రైతులు, సీడ్, ఫీడ్ వ్యాపారులు, ఎక్స్ పోర్టర్స్ ఈ నాలుగు రంగాలు అతి కీలకమని అన్నారు. ఈ సంక్షోభ సమయంలో నాలుగు విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అమెరికా దిగుమతి సుంకాలను పెంచిన నేపథ్యంలో రైతులు, ఆక్వారంగ నిపుణులు, వ్యాపారవేత్తలు, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో విజయవాడలోని ఓ ప్రైవేటు- హోటల్ లో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅ తిథులుగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, డిప్యూటి స్పీకర్ రఘురామ కృష్ణంరాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లా డుతూ కేవలం విదేశీ ఎగుమతులపైనే ఆధారపడకుండా, స్వదేశీ వినియోగం పెంచేలా పౌల్ట్రీర్లోనెక్ తరహాలో ఆక్వా రంగంలోనూ రొయ్యి ఉత్పత్తుదారులతో ఓ కమిటీ- వేసేందుకు ఆలోచన చేస్తున్నామని మంత్రితెలిపారు. అమెరికా సుంకాల కారణంగా తీవ్ర భయాందోళనలు చెందుతున్న ఆక్వా రైతులు- ఎగుమతిదారులు ప్రస్తుత పరిణామాలకు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఇతరమార్గాల ద్వారా ఆక్వారంగం కోలుకునే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై పరిస్థితులను నిశితంగా సమీక్షిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడంతోపాటు-, ఎక్కువ మంది ఆధారపడిన ఈ రంగానికి అండగా నిలుస్తామన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయంలో మత్స్య రంగం కీలకభూమిక పోషిస్తోందని... మన దేశం నుంచి అమెరికా వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై 26 శాతం దిగుమతి సుంకం అమెరికా ప్రభుత్వం విధించడం కలవరపాటుకు గురిచేస్తోందని మంత్రి అన్నారు. ఆక్వా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచేందుకు వీలుగా ఇప్పటికే విద్యుత్తు సబ్సిడీ ప్రకటించిందని, ఆక్వా రైతులకు యూనిట్ రూ. 1.50 పైసలకే అందించనున్నట్లు తెలిపారు. అమెరికా విధించిన సుంకాల ఉపద్రవాన్ని అవకాశంగా మలచుకుని ఎవరికీ ఎలాంటి నష్టం లేకుండా పరస్పర సహకారంతో ముందుకు వెళ్తామని ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరోగ్యానికి రొయ్యల వల్ల కలిగే మేలు గురించి విస్తృతంగా ప్రచారం చేయడంతోపాటు- ప్రతి ఒక్కరూ రొయ్యల వినియోగం పెంచేలా చేస్తే ఎగుమతులపై ఆధారపడాల్సిన అవసరం రాదన్నారు. రొయ్యలు తీసుకోవడం వల్ల గుడ్ కొలస్ట్రాల్ శరీరంలో చేరుతుందని, తద్వారా ఆరోగ్యంకు మేలు జరుగుతుందన్నారు. ఆర్మీ మెనులో సైతం రొయ్యిని చేర్చే విషయమై కేంద్ర మంత్రిని కలిసి చర్చిస్తామన్నారు. వైరస్ వంటి ఇబ్బందులు మరింత పెరగకుండా రొయ్యలు కొనుగోలు జరిగేలా చూస్తామన్నారు. రాష్ట్రంలోని ఎగుమతిదారులు- ఇతర రాష్ట్రాల అసోయేషన్ ప్రతినిధులతో కలిసి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని తెలిపారు.ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్ రావు మాట్లాడుతూ రొయ్యల్లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుందని, ప్రోటీ-న్ ఫుడ్ ఆరోగ్యానికి మంచి చేస్తుందని, ఈ విషయంపై వినియోగదారుల్లో అవగాహన కల్పిస్తే రొయ్య దేశీయ వినియోగం పెరుగుతందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆక్వా రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువ అని ఈ రంగాన్ని ఆదుకుంటామన్నారు. ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ప్రాసెసింగ్, ఎక్స్ ఫోర్ట్ వ్యాపారులు, హెచరీస్, ఫీడ్ వ్యాపారులు ఫండ్ ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్ బాగుందన్నారు. రొయ్యలు తినటం వలన కలిగే లాభాలు నిపుణులు, వైద్యుల అభిప్రాయాలను సోషల్ మీడియాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ ఉపద్రవం నుంచి బయటపడే మార్గాలను ప్రభుత్వం కల్పించాలని పలువురు రైతులు కోరారు.

# పోలీసుల విచారణకు హాజరైన ప్రభావతి

అమరావతి,గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ ప్రభావతి పోలీసుల విచారణకు హాజరయ్యారు. సోమవారం ఉదయం విచారణ నిమిత్తం ప్రభావతి ఒంగోలు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. అయితే మధ్యాహ్నం విచారణకు హాజరుకావాలని ఎస్పీ దామోదర్ చెప్పారు. దీంతో ఎస్పీ కార్యాలయం నుంచి ప్రభావతి తిరిగి వెళ్లిపోయారు. ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో డాక్టర్ ప్రభావతి ఐదవ నిందితురాలిగా ఉన్నారు. ఈకేసులో రెండు రోజుల పాటు ప్రభావతిని విచారించేందుకు ఎస్పీ దామోదర్ ముందస్తుగా ఆమెకు నోటీసులు ఇచ్చారు. నోటీసులు అందుకున్న ప్రభావతి ఈరోజు ఉదయం 10 గంటలకు విచారణకు వచ్చారు. కానీ ఎస్పీ కార్యాలయంలో మీ కోసం కార్యక్రమంతో పాటు డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ఉండటంతో ఎస్పీ బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 1:30 గంటకు హాజరుకావాలని ప్రభావతికి పోలీసులు తెలిపారు. దీంతో వెళ్లిపోయిన ప్రభావతి తిరిగి 1:30 గంటలకు విచారణకు రానున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి నరసాపురం ఎంపీగా ఉన్న రఘురామ కృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ జరిగినప్పటికీ మెడికల్ రిపోర్డులు మార్చి కోర్టుకు నివేదించారంటూ ప్రభావతిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణలపై ఫిబ్రవరి 7న మొదటి సారి ప్రభావతి విచారణకు హాజరైనప్పటికీ దాటవేత ధోరణిలోనే సమాధానం ఇచ్చారు. ఎస్పీ దామోదర్ అడిగిన ప్రతీ ప్రశ్నకు తెలియదు, గుర్తులేదు అంటూ సమాధానం ఇచ్చారు. దీంతో మరోసారి ప్రభావతిని విచారించేందుకు నోటీసులు ఇచ్చారు పోలీసులు. నేడు, రేపు విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఈరోజు ఉదయమే ప్రభావతి విచారణకు వచ్చారు. అయితే ఎస్పీ బిజీ షెడ్యూల్ ఉండటంతో మధ్యాహ్నం విచారణకు హాజరు అవ్వాలని చెప్పడంతో ప్రభావతి తిరిగి వెళ్లిపోయారు.

# బీజేపీ గురి..

న్యూఢిల్లీ: ఇప్పుడు బీజేపీ దృష్టి బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడులపైనే ఉంది. ఈ రాష్ట్రాల్లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ ఈ రాష్ట్రాల్లో ఎన్నికల సన్నాహాలను పటిష్టం చేయడానికి, కార్యకర్తలను సమాయత్తం చేయడానికి, స్థానిక నాయకులతో సమన్వయం కుదుర్చుకునేందుకు పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. ఇందుకోసం కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రతి నెలా రెండు రోజుల పాటు ఈ మూడు రాష్ట్రాల్లో పర్యటనలు చేపట్టనున్నారు. ఈ పర్యటనలు ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ప్రారంభమై, ఎన్నికలు ముగిసే వరకు కొనసాగనున్నాయి. పటిష్ట వ్యూహంతో బీజేపీ ఈ మూడు రాష్ట్రాల్లో తన ఓటు బ్యాంకును పెంచుకునేందుకు, ప్రత్యర్థి పార్టీలను ఎదుర్కొనేందుకు సన్నద్ధమవుతోంది.

బీహార్‌లో బీజేపీ వ్యూహం

బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు 2025అక్టోబర్-నవంబర్‌లో జరగనున్నాయి. ఈ రాష్ట్రంలో బీజేపీ జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీఏ)లో కీలక భాగస్వామిగా ఉంది. ఇందులో నితీష్ కుమార్ నేతృత్వంలోని జనతా దళ్ (యునైటెడ్), చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్), ఇతర చిన్న పార్టీలు ఉన్నాయి. అమిత్ షా ఏప్రిల్ 30,మే 1 తేదీల్లో బీహార్‌లో పర్యటించనున్నారు. ఈ సమయంలో ఆయన పట్నా, గయ,భాగల్పూర్ తదితర నగరాల్లో సమావేశాలు నిర్వహించి, బూత్ స్థాయి కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నారు. బీహార్‌లో అధికారాన్ని నిలబెట్టుకోవడంతో పాటు, రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షం అయిన రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్ కూటమిని ఎదుర్కొనేందుకు బీజేపీ ఈ పర్యటనలను చేపడుతోంది. గత ఎన్నికల్లో బీజేపీ 74 సీట్లు గెలుచుకున్నప్పటికీ, ఈసారి సీట్ల సంఖ్యను 100కి పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. షా ఈ పర్యటనల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్లను ఆకర్షించేందుకు కేంద్ర పథకాలైన ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వంటివాటిని హైలైట్ చేయనున్నారు.

టీఎంసీకి సవాలు విసిరేందుకు..

పశ్చిమ బెంగాల్‌లో 2026 మార్చి-ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ రాష్ట్రంలో బీజేపీ అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కి ప్రధాన ప్రత్యర్థిగా ఉంది. 2021 ఎన్నికల్లో టీఎంసీ 215 సీట్లతో ఘన విజయం సాధించగా, బీజేపీ 77 సీట్లతో రెండో స్థానంలో నిలిచింది. అమిత్ షా ఏప్రిల్ 14-15 తేదీలలో కోల్‌కతా, హౌరా, ముర్షిదాబాద్ జిల్లాల్లో పర్యటించనున్నారు. బీజేపీ ఈ రాష్ట్రంలో తన ఓటు శాతాన్ని 40 శాతం నుంచి 50శాతానికి పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పర్యటనలో అమిత్‌షా స్థానిక నేతలతో ఎన్నికల ప్రచార వ్యూహాలను రూపొందించడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడంపై దృష్టి సారించనున్నారు.

తమిళనాడులో కొత్త ఒరవడి

తమిళనాడులో 2026 మార్చి-ఏప్రిల్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ ఇప్పటి నుంచే సన్నాహాలు ప్రారంభించింది. ఈ రాష్ట్రంలో బీజేపీ గతంలో ఎన్నడూ గణనీయమైన విజయం సాధించలేదు. కానీ ఇప్పుడు అధికార డీఎంకే-ఇండియా కూటమిని ఎదుర్కొనేందుకు ఏఐఏడీఎంకేతో మళ్లీ పొత్తు కుదుర్చుకునే ప్రయత్నాలు చేస్తోంది. అమిత్ షా ఏప్రిల్ 10-11 తేదీల్లో చెన్నై, కోయంబత్తూర్, మధురైలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన ఏఐఏడీఎంకే నేత ఎడప్పాడి పళనిస్వామితో సమావేశమై, కూటమి ఒప్పందంపై చర్చలు జరపనున్నారని సమాచారం. 2021 ఎన్నికల్లో ఈ రెండు పార్టీల కూటమి 66 సీట్లు గెలిచినప్పటికీ, తర్వాత విడిపోయాయి. ఈసారి బీజేపీ తమిళనాడులో కనీసం 50 సీట్లు గెలవాలని లక్ష్యంగా పెట్టుకుంది. షా పర్యటనల్లో రామేశ్వరం తదితర ఆధ్యాత్మిక కేంద్రాల్లో హిందుత్వ ఎజెండాను ప్రచారం చేయడంతో పాటు, డీఎంకే ద్రవిడ రాజకీయాల ఆధిపత్యంపై విమర్శించే అవకాశం ఉంది. అలాగే కేంద్ర ప్రాజెక్టులైన పంబన్ వంతెన, రైల్వే ఆధునీకరణలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేయనున్నారు.

# ఆర్టీసీ కలెక్టర్‌కు సీఎం బంపర్‌ఆఫర్

హైదరాబాద్,ఆరు అడుగుల బస్సులో ఏడు అడుగుల పొడవుతో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగి అమీన్ అహ్మద్ అన్సారీ గత వారం రోజులుగా నెట్టింట హల్‌చల్ చేస్తున్నాడు. బస్సు ఎత్తుకు మించి పొడవు ఉండటంతో విధులు నిర్వహించడం సవాల్‌గా మారిందని, తరచూ బస్సుల్లో రోజూ సగటున 5 ట్రిప్పుల్లో 10గంటల వరకు ప్రయాణించాల్సి వస్తోందని వాపోయాడు. 195 సెం.మీ. ఎత్తుండే బస్సు లోపల 214 సెం.మీ. పొడవున్న తాను గంటల తరబడి తల వంచి ప్రయాణిస్తుండటం వల్ల మెడ, వెన్నునొప్పి, నిద్రలేమితో హాస్పిటల్స్?చుట్టూ తిరగాల్సి వస్తోందని తన గోడు విన్నవించుకున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అతడికి ఆర్టీసీలోనే మరేదైనా ఉద్యోగం ఇచ్చేలా చూడాలని ప్రయాణికులు సైతం విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ క్రమంలో ఏడడుగుల కండక్టర్ సమస్యపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. అతడికి ఆర్టీసీలోనే వేరే ఉద్యోగం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ విషయాన్ని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు.

# గాంధీ కుటుంబ కనుసన్నల్లోనే పార్టీ




న్యూఢిల్లీ, కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం మారినా..పెత్తనం అంతా ఇప్పటికీ ఆ ముగ్గురి చేతుల్లోనే ఉంది. వారి కనుసన్నల్లోనే పార్టీ నడుస్తోంది. సోనియా,రాహుల్, ప్రియాంకలే నిర్దేశం చేస్తున్నారు. ఎందరు నేతలు ఉన్నా గాంధీ కుటుంబ సభ్యులకు మించిన నాయకులు కనపడడం లేదు. దళితనేత మల్లికార్జు ఖర్గే కేవలం పేరుకే అధ్యక్షుడు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేరు. రాహుల్ కోటరఈ చెప్పినట్లుగా నడుచుకోవాల్సిందే. దీనికితోడు వయసు మీదపడడంతో పెద్దగా ఉత్సాహంగా కనిపించడం లేదు. అందుకే రాహుల్ స్థానంలో రాగలిగిన బలమైన నాయకుడెవరూ కాంగ్రెస్‌లో కనపడడం లేదు. రానున్న రోజులన్నీ కాంగ్రెస్‌కు పరీక్షను నిలిపేవే. ఎందుకంటే ఇప్పటి వరకు అన్నా చెల్లెళ్లు పెద్దగా సాధించేందేమీ లేదు. అలాగే వారు సాధిస్తారన్న ఆశలు కూడా లేవు. ఇకపోతే వీరిని కాదని సోనియా ఎలాంటి నిర్ణయం తీసుకునేలా లేరు. మరీ ముఖ్యంగా అధికారం దక్కితే రాహుల్‌కే పగ్గాలు కట్టబెట్టాలన్నది సోనియా వ్యూహంగా ఉంది. కర్నాటక, ఆ తరవాత తెలంగాణలో అధికారం దక్కడంతో కొంత ఊరట లభించింది. ప్రియాంకకు పగ్గాలు అప్పగిస్తే ఏమైనా అదృష్టం మారుతుందా అని కూడా కొందరు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్‌ను తుడిచిపెడితే బిజెపికి దేశంలో ఇక తిరుగుండదు. ఆ తర్వాత భారత రాజకీయాలు పూర్తిగా బిజెపి చేతుల్లోకి మారుతాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కూడా పూర్తిగా కనుమరుగు కానుంది. కాంగ్రెస్ కనుమరుగయితే ప్రాంతీయ పార్టీలను తొక్కేయాలని మోడీ చూస్తారు. వివిధ పద్ధతులతో మోదీ ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహం కారణంగా కాంగ్రెస్ గింగిరాలు కొట్టుకుంటోంది. ఐటి శాఖ నోటీసులు, అకౌంట్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం అంతా ఓ పద్ధతి ప్రకారం సాగుతున్నాయి. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న నినాదం పూర్తిగా సాకారం అయ్యే దిశగా భారత రాజకీయాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పూర్తిగా అంతమయితే ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టడం బిజెపికి పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ అవినీతి ఊబిలో కూరుకుని పోయాయి. ఈ అవినీతే అస్త్రంగా మోడీ వాటిని దునుమాడే అవకాశం ఉంది. కాంగ్రెస్ బలపడడం కాంగ్రెస్‌కు మాత్రమే ముఖ్యం కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి, మన సమాజానికి కూడా ఎంతో ముఖ్యం అని గుర్తించాలి. కాంగ్రెస్ జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నదని స్పష్టంగా తెలుసు. ఇక ప్రస్తుతం ఓ ఎంపిగా మాత్రమే ఉన్న రాహుల్ షాడో అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నించగల ధైర్యం కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ లేదు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉ ండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్టానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. అసమ్మతి లేకుండా గట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచన రాహుల్ ఉన్నట్లుగా కనిపించడం లేదు. గ్రూపులను ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్రాల్లో అసమ్మతి నేతలు చెలరేగకుండా చూసుకోవాలి. ముందు పార్టీలో చిల్లర రాజకీయాలను తగ్గించుకోవాలి. కలసికట్టుగా పోరాడాలన్న కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ కొంతయినా ప్రభావం చూపగలదు.

# రేవంత్ స్కోర్ బోర్డులో మరో మైనస్ మార్క్?



హైదరాబాద్,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి, పట్టు మని పదిహేను నెలలు కూడా కాలేదు. ఇంతలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన పట్ల ప్రజల్లో కొంచెం చాలా ఎక్కువగానే అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రభుత్వంలో అసమ్మతి చాప కింద నీరులా వ్యాపిస్తోంది. విపక్షాలు సరే సరి ఆశించిన దాని కంటే ముందే పరిస్థితి తమకు అనుకూలంగా మారుతోందని సంబర పడుతున్నాయి. మరో వంక కాంగ్రెస్ అధిష్టానం కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటకు ముందిచ్చిన విలువ ఇవ్వడం లేదు. అందుకు మంత్రివర్గ విస్తరణ అంశాన్ని ఒక ప్రహసనంగా మార్చడమే నిదర్శనంగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. అలాగే ఇటీవల ఢిల్లీలో చోటు చేసుకున్న కొన్ని పరిణామాలను గమనిస్తే ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ఫిర్యాదులను కాంగ్రెస్ అధిష్టానం సీరియస్‌గా పరిశీలిస్తోందని అంటున్నారు. నిజానికి కాంగ్రెస్ పార్టీలో ఫిర్యాదుల సంస్కృతి కొత్తేమీ కాదు. ముఖ్యమంత్రులపై ఫిర్యాదులు, ముఖ్యనాయకుల మధ్య వివాదాలు కాంగ్రెస్ కల్చర్ లో ఎప్పటినుంచో ఉన్నదే అంటున్నారు. ఒక విధంగా ముఖ్యమంత్రులు తోక జాడించకుండా ఉండేందుకు పక్కలో బల్లెంలా అసమ్మతిని అధిష్టానమే ప్రోత్సహించే కల్చర్ ఇందిరమ్మ రోజుల నుంచీ ఉ ందని అంటారు. నిజమే కాంగ్రెస్ లో ఈ కల్చర్ ఎప్పటినుంచో ఉన్నదే. అయితే ఇంతవరకు ముఖ్యమంత్రి వ్యతిరేకుల నుంచి వచ్చిన ఫిర్యాదులను అంతగా పట్టించుకోని అధిష్టానం,ఇప్పుడు కొంచెం సీరియస్ గానే ఫిర్యాదులను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే' ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నిసార్లు ఢిల్లీ వెళ్ళినా అధిష్టానం అగ్ర నేతల దర్శనం లభించడం లేదని అంటున్నారు. మరోవంక అధిష్టానం నేతలు, అసమ్మతి నేతలకు పిలిచి మరీ అప్పాయింట్మెంట్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అన్నిటినీ మించి కంచ గచ్చిబౌలి (హెచ్‌సీయూ) భూముల వివాదం, జాతీయ స్థాయిలో పార్టీ ఇమేజ్ ని గట్టిగా దెబ్బ తీసిందని అధిష్టానం భావిస్తోందని అంటున్నారు. ముఖ్యంగా ఇందుకు సంబంధించి సుప్రీం కోర్టు ప్రభుత్వ వాదనలను పూర్తిగా పూర్వ పక్షం చేస్తూ చేసిన వ్యాఖ్యలు, ఇందుకు సంబంధించి జాతీయ మీడియాలో జరుగుతున్న వ్యతిరేక ప్రచారం కాంగ్రెస్ అధిష్టానాన్ని మరింత అలర్ట్ చేసిందని అంటున్నారు. కంచ గచ్చిబౌలి (హెచ్‌సీయూ) భూముల వివాదం రాజకీయమ రంగు పులుముకోవడంతో కాంగ్రెస్ అధిష్టానం సమస్యను సీరియస్ గా తీసుకోవడమే కాకుండా, పరిష్కారాన్నితన చేతుల్లోకి తీసుకున్నట్లు తెలుస్తోందని అంటున్నారు. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం ఇప్పటికీ,మీడియాలో జరుతున్న ప్రచారం మొత్తం ఫేక్ అనే భావనలోనే ఉన్నారు. ఏఐ ద్వారా కొందరు ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లుగా వీడియోలు, ఫొటోలను సృష్టించి సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఈ మేరకు అధికారులు ఇస్తున్న వివరణ ఆధారంగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీడియా మీద కత్తులు దూస్తున్నారు. శనివారం (ఏప్రిల్ 5) కంచ గచ్చిబౌలి వివాదంపై అధికారులతో నిర్వహించిన సమీక్షలోనూ సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున హైకోర్టుకు విజ్ఞప్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మరో వంక నిజానిజాలు ఎలా ఉన్నప్పటికీ కంచ గచ్చిబౌలి భూముల వివాదం జాతీయ స్థాయిలో కాంగ్రెస్ ఇమేజ్ ని దెబ్బ తీసిన నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం నష్ట నివారణ చర్యలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రానికి వచ్చిన టీపీసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ కంచ గచ్చిబౌలి భూముల అంశంపై ముగ్గురు మంత్రులతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీతో సచివాలయంలో శనివారం (ఏప్రిల్ 5) సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా అటవీ భూమి అవునా కాదా, గతంలో ఏమి జరిగింది వంటి సాంకేతిక అంశాల జోలికి వెళ్ళకుండా విద్యార్థుల ఆందోళనలు, భూములు చదును చేసే క్రమంలో నెమళ్లు. జింకలు ఇబ్బందికి గురైనట్టు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారానికి సంబంధించి మంత్రుల కమిటీని మీనాక్షి నటరాజన్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అలాగే మంత్రులతో భేటీ అనంతరం ఎన్ఎస్ యూఐ, యూత్ కాంగ్రెస్ నేతలతో గాంధీభవన్‌లో ఆమె వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె కంచ గచ్చిబౌలి భూముల వివాదాన్ని ఎవరికీ నష్టం కలగకుండా పరిష్కరించాలని కాంగ్రెస్ అధిష్టానం ఆలోచనని స్పష్టం చేశారు. ఈ పరిణామాలను గమనిస్తే కాంగ్రెస్ అధిష్టానం రాజకీయ కోణంలో చూస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధోరణి అందుకు భిన్నంగా ఉ ందని అంటున్నారు. మీనాక్షి నటరాజన్ మరి కొందరు నాయకులూ, సంస్థలతోనూ చర్చలు జరిపిన తర్వాత అధిష్టానానికి నివేదిక ఇస్తారని ఆ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటయని అంటున్నారు. ఈ నేపథ్యంలో కంచ గచ్చిబౌలి భూముల వివాదం ఎక్కడి వరకు వెళుతుంది? చివరకు ఏమి జరుగుతుంది? అధిష్టానం తీసుకునే నిర్ణయం రాజకీయంగా ఎలాంటి విపరిణామాలకు దారి చూపుతుంది? ఎలాంటి 'మార్పు' తెస్తుంది? అన్నవన్నీ శేష ప్రశ్నలు. అయితే చివరకు ఏమి జరిగినా, ఏమీ జరగక పోయినా అధిష్టానం దృష్టిలో ముఖ్యమంత్రి స్కోర్ బోర్డులో ఇది మరో మైనస్ మార్క్ అవుతుందని కాంగ్రెస్ వర్గాలు భాస్తున్నాయి.

# ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్



హైదరాబాద్,ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్ మోగనుంది. ఈ మేరకు కార్మిక సంఘాల జెఎసి నోటీసులు ఇచ్చింది. ఆర్టీసీ ఉద్యోగులకు నేటి వరకు జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే నెరవేర్చాలి డిమాండ్ చేసింది. అంతకు ముందు ఆర్టీసీ యాజమాన్యానికి టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌లో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తో పాటు లేబర్ కమిషనర్‌ను కలిసి ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నోటీ-సులు అందజేశారు. ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నేతల చర్చలు విఫలం కావడం వల్లే మే 7వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చామని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందంటూ ఇప్పటి వరకు పీఆర్సీల ఊసే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రి-టైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు సైతం చెల్లించలేదని వారంతా వాపోయారు. అటు- పీఆర్సీ లేదు.. ఇటు- జీతాలు సైతం లేవంటూ ప్రభుత్వంపై ఆర్టీసీ జేఏసీ నేతలు మండిపడ్డారు. ఇక ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడిపించాలని సంస్థ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే 40 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆర్టీసీ జేఏసీ నేతలు గుర్తు చేశారు. ఈ సమ్మె వ్యవహారంపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు రెండు సార్లు వినతి పత్రం సమర్పించినా.. వారి నుంచి కనీస స్పందన సైతం లేదని వారు తెలిపారు. ఇక లేబర్ జాయింట్ కమిషనర్ అయితే.. ఎలక్షన్ కోడ్ అంటూ తమ మాటను దాటవేశారని చెప్పారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే దిశగా ఓ కార్యక్రమం అయితే చాప కింది నీరులా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సంస్థ యాజమాన్యాన్ని ఆర్టీసీ జేఏసీ నేతలు హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులంతా మే 7వ తేదీ నుంచి ఉధృతంగా సమ్మె బాట పట్లనున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు.

# మోడీపై నెట్టేసి చేతులు దులుపుకున్న చంద్రబాబు!



అమరావతి,రాజకీయ నాయకుల మాటలు, చేతల్లో అంతరార్థాలు చాలా ఉ ంటాయి. అలాంటిది ఇప్పుడు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేవలం ఒక్క లేఖ ద్వారా.. ట్రంప్ నిర్ణయాల కారణంగా విలవిల్లాడుతున్న ఆక్వారంగం వారి బాధలను పట్టించుకోవాల్సిన తన బాధ్యతను కేంద్రంపైకి నెట్టేసి చేతులు దులుపుకున్నారు. ఆక్వా పరిశ్రమ లేదా ప్రజల దృష్టిలో.. చేస్తే మోదీ ఏదైనా మాయ చేసి ఆక్వారంగాన్ని కాపాడాలి.. అలా జరగకపోతే అది మోదీ వైఫల్యం అనే భావన కలిగే పరిస్థితిని కలిగించారు.ఒకవైపు ఎన్డీయేలో రెండో అతిపెద్ద భాగస్వామిగా ఉంటూనే.. రాష్ట్రంలో పరిపాలన నిర్వహించడానికి కేంద్రం సాయంపై ఇతోధికంగా ఆధారపడుతున్న చంద్రబాబునాయుడు.. ఇప్పుడిలా కేంద్రాన్ని ఇరికించేసి తాను చేతులు దులుపుకోవడం పట్ల భాజపా నాయకులు గుస్సా అవుతున్నారు.ఏపీ లో ఆక్వా పరిశ్రమ కూడా చాలా కీలకమైనది. ఆక్వా రంగంలో ఉన్న వారిని ప్రసన్నం చేసుకోవడానికి ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఏదో ఒక తాయిలాలు ప్రకటిస్తూనే ఉంటారు. ఇదంతా ఒక ఎత్తు అయితే.. ఇప్పుడు అమెరికా అధినేత ట్రంప్ సుంకాల ప్రభావంగా.. ఆక్వారంగానికి తాత్కాలిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ఆక్వా దిగుమతులపై సుంకాలు పెంచడంతో.. కొంతకాలం ఆర్డర్ల పరంగా ఇబ్బందులు ఉంటాయి. తర్వాత నెమ్మదిగా అంతా సర్దుకుంటుంది. కానీ ఈలోగా ఆక్వా రైతులు నానా గగ్గోలు పెడుతున్నారు.సాధారణంగా ఏ దిగుమతులపైన అయినా.. ఒక ప్రభుత్వం సుంకాలు పెంచితే.. ఆ దేశంలో వాటి ధర పెరుగుతుంది. ధర పెరిగినందున వినియోగం తగ్గుతుంది. వినియోగం తగ్గడం అనేది స్వల్పకాలిక పరిణామం. ప్రజలు కొత్త ధరలకు అలవాటయ్యాక వాడకం మళ్లీ మామూలుగా ఉంటుంది.అయితే ఈలోగా ఆక్వా రైతులకు కొంత నష్టాలు తప్పవు. ఇప్పటికిప్పుడు వారిని ప్రసన్నం చేసుకోవడానికి చంద్రబాబునాయుడు.. బరువును కేంద్రం మీదికి నెట్టేసి చేతులు దులుపుకున్నారు. ఆక్వా ప్రాధాన్యాన్ని గుర్తించి ఈ దిగుమతులపై పన్ను మినహాయించాల్సిందిగా ట్రంప్ ను కోరాలని, ఆయన పీయూష్ గోయల్ కు లేఖ రాసేశారు. ట్రంప్ ప్రస్తుతం అనుసరిస్తున్న ధోరణిలో పీయూష్ గోయల్ నుంచి లేఖ వెళితే పట్టించుకుంటారనుకోవడం భ్రమ. పీయూష్ కాదు కదా.. ఒకసారి విధానం ప్రకటించిన తర్వాత నరేంద్రమోడీ అడిగినా కూడా సుంకాలు తగ్గిస్తారనుకోవడం భ్రమ.ఇలాంటి పరిస్థితుల్లో చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయడం వల్ల.. ఒకవేళ సుంకాలు తగ్గకపోతే.. అది కేంద్రం వైఫల్యం కింద ఎస్టాబ్లిష్ అవుతుందని.. ఇండైరెక్టుగా మోడీ పరువు తీయడానికే చంద్రబాబు ఇలాంటి లేఖ రాశారని కాషాయదళ నేతలు అంటున్నారు. రాష్ట్రంలో ఆక్వారంగం కొంతకాలం నష్టపోతుందని తెలుసు. ప్రభుత్వాధినేతగా తనకు ఏదైనా ఆలోచన ఉంటే వారికి నష్ట నివారణ ఊరట చర్యలు ప్రకటించాలి. లేదా, మిన్నకుండాలి. అంతే బంతిని కేంద్రం కోర్టులోకి నెట్టేసి చోద్యం చూడడం ఏంటని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# నర్సింగ్ విద్యాసంస్థలను ప్రక్షాళన చేయాలి



అమరావతి,రాష్ట్రంలో నర్సింగ్ విద్యా సంస్థల ఏర్పాటు మరియు వాటి నిర్వహణను నియమాలకనుగుణంగా పూర్తిగా ప్రక్షాళన చేయాలని ఆరోగ్య శాఖామంత్రి శ్రీసత్యకుమార్ యాదవ్ ఆకాంక్షించారు. ఈ విషయాలను పర్యవేక్షించే హైపవర్ కమిటీ కొత్త ఛైర్మన్, మాజీ హైకోర్టు జడ్జి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావుకు మంత్రి ఈ మేరకు సూచించారు. నూతన ఛైర్మన్ గాబాధ్యతలు స్వీకరించిన జస్టిస్ దుర్గాప్రసాదరావు సోమవారం నాడు మంత్రితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు పలు విషయాలను చర్చించారు. నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటు మరియు వాటి నిర్వహణకు సంబంధించి పర్యవేక్షణ విషయాల్లో పలు లోపాలు తమ దృష్టికొచ్చాయని మంత్రి వివరించారు. పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగినట్లు ఆరోపణలొచ్చాయని, వాటికి అడ్డుకట్ట వేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో దాదాపు 560 విద్యా సంస్థల్లో,ఏడాదికి 30,000 మంది నర్సులు ఉ త్తీర్ణులవుతున్నారని, వీరిలో 133 సంస్థలు అనగా మొత్తంలో దాదాపు 25 శాతం 2019-2024 కాలంలో ఏర్పాటయ్యాయని మంత్రి వెల్లడించారు. ఈ సమయంలో భారతీయ నర్సింగ్ కౌన్సిల్ నిబంధనలను ఉల్లంఘించి పేరెంట్ హాస్పిటల్ లేకుండానే 28 సంస్థల స్థాపనకు అనుమతించారని, దీని పరిణమాల పట్ల మంత్రి ఆందోళన వ్యక్తంచేశారు. గత పది నెలల కాలంలో కూటమి ప్రభుత్వం కేవలం 15 నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటుకు మాత్రమే లోతైన పరిశీలన అనంతరం అనుమతించదని తెలిపారు. పేరెంట్ హాస్పిటల్ లేకుండా కొత్త సంస్థల ఏర్పాటు- కోసం తనపై ఒత్తిడి వచ్చినా అనుమతించడానికి తిరస్కరించినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. చిరునవ్వుతో రోగులకు సేవలందిచాల్సిన నర్సుల పాత్ర ఎంతో ప్రాముఖ్యత కలిగినదని, అటువంటి నర్సులను తయారు చేసే విద్యా సంస్థల ఏర్పాటు-, వాటి నిర్వహణలో అవినీతి, అక్రమాలు చోటు-చేసుకుంటే అవాంఛనీయ పరిణామాలు ఎదురువుతాయని, అందువల్ల వాటిని అడ్డుకోవాలని మంత్రి హెచ్.పి.సి. ఛైర్మన్ ను కోరారు. అందుకు ప్రభుత్వం పూర్తి సహకారాన్నందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. నర్సింగ్ విద్యాసంస్థలలో నాణ్యమైన విద్యను అందించే దిశగా సరైన పర్యవేక్షణ లోపిస్తోందని, ఈ దిశగా పటిష్టమైన చర్యలు చేపట్టాలని మంత్రి శ్రీసత్యకుమార్ యాదవ్ సూచించారు. నర్సింగ్ విద్యాసంస్థల ఏర్పాటు వాటి నిర్వహణకు సంబంధించి హెచ్.పి.సి రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్, డి.యమ్. ఇల మధ్య సరైన సమన్వయంతో మంచి ఫలితాలు సాధించేలా తగు చర్యలు చేపట్టాలని హెచ్.పి.సి. నూతన ఛైర్మన్ కు మంత్రి సూచించారు.

# మహాయుతి కూటమిలో కొత్త వివాదం..




ముంబై: శివసేన ఎంపీ మానే చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. తన పార్టీ అధినేత, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేని పొగుడుతూ ఆయన "ప్రజల సీఎం" అని అన్నారు.ఏక్ నాథ్ షిండే రికార్డుల్లో ఉపముఖ్యమంత్రి కావచ్చు, కానీ ఆయన ప్రజల ముఖ్యమంత్రి అని శివసేన ఎంపీ ధైర్యశీల్ మానే శనివారం అన్నారు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూటమి అఖండ విజయం సాధించిన తర్వాత, సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ పదవీ చేపట్టిని కొన్ని నెలల తర్వాత ఎంపీ నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి.హట్కనంగలే లోక్‌సభ నియోజకవర్గానికి రెండుసార్లు ఎంపీగా ఎన్నికైన మానే, ఏక్‌నాథ్ షిండే హాజరైన సమావేశంలో ఈ వ్యాఖ్య చేశారు. "ఏక్‌నాథ్ షిండే ఉప ముఖ్యమంత్రి అని ప్రభుత్వ రికార్డులో ఉంది, కానీ సామాన్య ప్రజల భావోద్వేగాలను చూస్తే, వారికి ఏక్‌నాథ్ షిండే మాత్రమే ముఖ్యమంత్రి అని స్పష్టంగా తెలుస్తుంది" అని అన్నారు. షిండే ప్రజల మనస్సులో ఉన్నారని అన్నారు. పాఠశాలకు వెళ్లే పిల్లలు కూడా ఆయనను చూసి "షిండే సాహెబ్ వచ్చాడు" అని అంటారు. 2.5 ఏళ్ల షిండే సామాన్య ప్రజల మనస్సులను పాలించారని, ఆయన వారి కోసం ఎంతో కష్టపడ్డారని మానే అన్నారు.

మహాయుతిలో మరోసారి వివాదం:

మానే వ్యాఖ్యలు మరోసారి మహాయుతిలో లుకలుకలు బయటపడ్డాయి. షిండేని ఏకంగా ప్రజల సీఎం అని చెప్పడం వీటికి బలం చేకూర్చిందని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో నన్ను తేలికగా తీసుకోకండి అంటూ షిండే హెచ్చరించారు. గతేడాది చివర్లో జరిగి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీంశివసేన (షిండే)ంఎన్సీపీ(అజిత్ పవార్)ల "మహాయుతి కూటమి" సంచలన విజయం సాధించింది. మొత్తం 288 స్థానాలకు గానూ 233 సీట్లను కైవసం చేసుకుంది. బీజేపీ 132 సీట్లను, శివసేన 57, ఎన్సీపీ 41 స్థానాలను గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి.అయితే, ఏక్‌నాథ్ షిండే సీఎం పోస్టు కోసం చాలా ప్రయత్నించారు. అయితే, బీజేపీ బలం ఎక్కువగా ఉ ండటంతో ఫడ్నవీస్ సీఎంగా ఎన్నికయ్యారు. అప్పటి నుంచి ఏక్‌నాథ్ షిండే అసంతృప్తితో ఉన్నారు. పలు సందర్భాల్లో ఆయన తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. సీఎం ఫడ్నవీస్ ఆధ్వర్యంలో సమావేశాలకు గైర్హాజరు అయ్యారు. దీనిని బట్టి మహాయుతిలో విభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నట్లు తెలుస్తోంది.

# మద్యం అమ్మకాల జోరు.. తెలంగాణ ఎక్సైజ్ శాఖకు భారీగా ఆదాయం



హైదరాబాద్,తెలంగాణలో మద్యం అమ్మకాల జోరుతో ఎక్సైజ్ శాఖకు భారీగా ఆదాయం సమకూరింది. గత సంవత్సరంతో పోలిస్తే ఏడు శాతం మద్యం అమ్మకాలు పెరిగినట్లుగా అధికారులు వెల్లడించారు. 2024-25లో ప్రొహిబిషన్ ఎక్సైజ్ కు 34,600 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కొత్త మద్యం దుకాణాల కోసం ధరఖాస్తుల రూపంలో ఆదాయం రూ. 264.50 కోట్లు వచ్చిందని తెలిపారు. 2024-25 సంవత్సరంలో పన్నుల రూపంలో ఎక్సైజ్ శాఖకు రూ. 7000 కోట్ల సొమ్ము వచ్చిందని వెల్లడించారు. 2024-25లో సంవత్సరంలో 531 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే బీర్ల అమ్మకాల్లో 3 శాతం తగ్గుదల కనిపించిందని తెలిపారు. బీర్ల కంపెనీలు 15 రోజుల పాటు సరపరా నిలిపి వేయడంతో తగ్గుదల కనిపించింది. బీర్ల ధరలు పెంచడంతో బీర్ల అమ్మకాలు కొద్దిమేర తగ్గిపోయాయి. 2024-25 అర్థిక సంవత్సరంలో 2 శాతం లిక్కర్ సెల్స్ పెరిగాయి. గతంతో పోలిస్తే ప్రతి సంవత్సరంలాగ తెలంగాణలో మద్యం అమ్మకాల్లో పెరుగుదల కనిపించిందని అధికారులు తెలిపారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com